RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | ఆదివారం, మే 3, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 26 | పేజీలు: 8 | వెల : రూ.1



## అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ 200 సీట్లకుపైగా గెలుచుకోవడం ఖాయం

::: ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

# విద్యారంగం.. లోకేష్ మార్క్...



విజయవాడ, మే 2, (వాయిస్ టుడే ) : ప్రతి రాజకీయ పార్టీకి ప్రజలకు మంచి చేయాలని ఉంటుంది. కానీ విధానపరంగా వెళ్లే క్రమంలో రాజకీయాలు అలుముకుంటాయి. ఒకవైపు ప్రభుత్వ పాలన నడిపిస్తూనే రాజకీయాలు చేస్తేనే పార్టీలు మన గలవు. ప్రభుత్వపరంగా ఏ చిన్న మార్పు కోసం ప్రయత్నం చేసినా.. దాని వెనుక రాజకీయాలు అనేవి వెంటాడుతూనే ఉంటాయి. అయితే రాజకీయాలను పక్కనపెట్టి విద్యావ్యవస్థను సమూల మార్పులు తీసుకురావాలని మంత్రి నారా లోకేష్ భావించారు. ఇందుకు గట్టిగానే అడుగులు వేశారు. వాటికి సంబంధించిన సత్ఫలితాలు వచ్చాయి. పాఠశాల విద్యాశాఖలో సమూల మార్పులు తీసుకొచ్చారు. ఇప్పటివరకు పత్రిక ప్రకటనలకు కేవలం కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలు మాత్రమే పరిమితం అయ్యాయి. తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలల ఫలితాలను పత్రికల యాడ్ల రూపంలో ప్రచురించారు అంటే.. ప్రభుత్వ విద్య విషయంలో నారా లోకేష్ ఆలోచన ఎలా ఉందో ఇట్టే అర్థం అవుతుంది.మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ పోటీ ప్రపంచంలో తట్టుకోవాలి అంటే.. కచ్చితంగా మెరుగైన విద్యా బోధన ఉండాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా పాఠ్యాంశాలు కూడా మారాలి. ఇదే ఆకాంక్షను పాఠశాల విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన లోకేష్ బయటపెట్టారు. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్యా వరకు పాఠ్యాంశాల పునర్నిర్మాణం చేపట్టారు. క్వాంటం టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లాజిస్టిక్స్ వంటి గేమ్ చేంజర్ రంగాల్లో కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం ద్వారా లోకేష్ సరికొత్త మార్పునకు శ్రీకారం చుట్టారు. ఒక విజయంతో పనిచేసి ఎన్సీఈఆర్టీ, ఐఐటి మద్రాస్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల సహకారంతో సరికొత్త కోర్సులను కూడా రూపొందించారుఒక్క ప్రాథమిక, ఉన్నత విద్య విషయంలో మాత్రమే కాదు.. యూనివర్సిటీల విషయంలో సైతం లోకేష్ ప్రత్యేక ఆలోచనలతో ముందుకు సాగారు. యూనివర్సిటీలు అనేవి కేవలం పరీక్షలు నిర్వహించే కేంద్రాలుగా ఉండకూడదు అనేది ఆయన భావన. సరికొత్త ఆవిష్కరణలకు నిలయంగా మారాలని భావిస్తున్నారు. ప్రతి యూనివర్సిటీని ఒక పారిశ్రామిక సంస్థతో అనుసంధానం చేయడం ద్వారా విద్యార్థుల్లో అనుభవం లభిస్తుంది అని భావించారు. అందుకే ప్రపంచంలోనే టాప్ 200 యూనివర్సిటీలతో భాగస్వామ్యం కుదుర్చుకోవాలని లక్ష్యం ఆయనలో కనిపించింది. ఎంతలా అంటే నర్సింగ్, పాలిటెక్నిక్ డిప్లమో వంటివి పూర్తి చేసిన విద్యార్థులకు ఏకంగా జర్మన్, రష్యా వంటి భాష లను నేర్పించి విదేశాల్లో ఉద్యోగాలు లభించే స్థాయికి వారిని తీర్చిదిద్దుతున్నారు అంటే లోకేష్ ఆలోచన ఇట్టే అర్థం అవుతుంది.పాఠశాల విద్యాశాఖ స్వరూపాన్ని మార్చారు. విద్యా బోధనను మార్చారు. పాఠ్యాంశాలను మార్చారు. అంతటితో ఆగలేదు ఆయన ప్రయత్నం. మధ్యాహ్నం భోజనం లో సమూల మార్పులు తీసుకొచ్చారు. పోషకాలతో కూడిన మెనూ, కిచెన్ గార్డెన్లు, డిజిటల్ బోధన ద్వారా పాఠశాల విద్యను మరింత బలోపేతం చేశారు. లీప్ యాప్ ద్వారా తల్లిదండ్రులకు జవాబుదారీగా ఉండడం.. మరుగుదొడ్ల పరిశుభ్రత వంటి చిన్న అంశాలనుంచి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి పెద్ద అంశాల వరకు.. అన్ని నారా లోకేష్ ఆలోచనలే. వైసీపీ హయాంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. వాటిని గాడిలో పెట్టే పనిలో లోకేష్ కొంతవరకు సక్సెస్ అయ్యారు. అయితే ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల ఫలితాలను సైతం పత్రికలకు యాడ్ల రూపంలో ఇచ్చారు అంటే.. ప్రభుత్వ విద్యను ఏ స్థాయిలో నిలబెట్టారు అనేది ఇట్టే అర్థమవుతోంది.

### సర్కారీ స్కూల్స్ వైపు చూపు

ఏపీలో ప్రభుత్వ పాఠశాలలు వృద్ధి సాధించాయి. పదో తరగతి ఫలితాల్లో మెరుగైన స్థానాలను పొందాయి. కార్పొరేట్ తో పాటు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన ఫలితాలను సాధించడం విశేషం. సాధారణంగా ఫలితాలు వచ్చిన మరుసటి మీడియా ఫోకస్ అంతా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల

(మిగతా 2వ పేజీలో)



## "కాంగ్రెస్‌కు ఇక అవకాశం లేదు... 20 ఏళ్లు అధికారానికి దూరం": కేటీఆర్

హైదరాబాద్ :వాయిస్ టుడే : కల్వకుంట్ల తారక రామారావు (బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్) కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అవినీతి, కుంభకోణాలు పెరిగిపోయాయని, ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీకి మరో 20 సంవత్సరాల పాటు అధికారంలోకి వచ్చే అవకాశం లేదని వ్యాఖ్యానించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో నంది నగర్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేసిందని ఆరోపించారు. భూములు, మైనింగ్ వంటి రంగాల్లో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని, ఇందులో కాంగ్రెస్ మంత్రుల పాత్ర ఉందని అన్నారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కూడా ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటోందని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల సామాన్య ప్రజలపై భారం పెరిగిందని తెలిపారు. ఇటీవల గ్యాస్ సిలిండర్ ధర పెంపును నిరసిస్తూ పార్టీ నాయకులు ఎక్కడికక్కడ ఆందోళనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచిస్తూ, త్వరలో జరగనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, కమిటీ నిర్మాణం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఓటరు జాబితా సవరణ (SIR) ప్రక్రియలో చురుకుగా పాల్గొని అక్రమాలను అడ్డుకోవాలని పార్టీ నేతలకు సూచించారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, గత విజయాలను కొనసాగించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## ఈ నెల 10 న ప్రధాని తెలంగాణ పర్యటన: బీజేపీ రామచంద్రరావు



మెదక్ : మే 10న ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణకు విచ్చేస్తున్నారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన రాష్ట్రానికి రావడం ఇదే తొలిసారి. ఈ పర్యటన సందర్భంగా సుమారు రూ. 7,823 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు వెల్లడించారు. మెదక్ జిల్లా రామాయంపేట్ లో నిర్వహించిన మీడియా సమావేశంలోఅయన మాట్లాడారు. రామచంద్రరావు మాట్లాడుతూ జహీరాబాద్లో ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ సిటీ, వరంగల్లో టెక్స్టైల్ పార్క్, పీఎం మిత్ర హ్యాండ్లూమ్ పార్క్ వంటి కీలక ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. అదేవిధంగా హఫీజ్పేట్, జోగులాంబ ప్రాంతాల్లో రైల్వే స్టేషన్లు, జాతీయ రహదారుల అభివృద్ధి వంటి కార్యక్రమాలు కూడా

(మిగతా 2వ పేజీలో)



## మా లక్ష్యం సర్వోదయ తెలంగాణ

### సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు

### పాంచజన్యం పేరుతో 5 ప్రాధాన్యత అంశాలు: కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో కొత్త రాజకీయ శక్తిగా వస్తామని చెప్పాం. వచ్చాం. అన్ని అడ్డంకులను దాటుకొని తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయ ఫ్లాట్ ఫామ్ ను ఏర్పాటు చేసుకున్నాం. 20 ఏళ్ల పాటు సాగిన తెలంగాణ జాగృతి స్వచ్ఛంద సంస్థగా అలాగే కొనసాగుతుందని తెలంగాణ రక్షణ సేన అధినేత కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. కవిత మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపైన తెలంగాణ రక్షణ సేన మాట్లాడుతుంది. పోరాటం చేస్తుంది. తెలంగాణ సాధించుకున్న తర్వాత మనం సర్వోదయ తెలంగాణ కావాలనుకున్నాం. ఇప్పుడు మేము సర్వోదయ తెలంగాణ లక్ష్యంగా ముందుకు వస్తున్నాం. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నిండటమే సర్వోదయ తెలంగాణ లక్ష్యం. సర్వోదయ తెలంగాణ సాధించటం కోసం మేము పాంచజన్యం అనే ఐదు అంశాలను తీసుకున్నామని అన్నారు. ఆధర్మం పై యుద్ధం చేసేందుకు శ్రీకృష్ణుడు మోగించిన యుద్ధబేరియే పాంచజన్యం. మేము కూడా అదే స్ఫూర్తితో పాంచజన్యం పేరుతో ఐదు ప్రాధాన్యత అంశాలను తీసుకున్నాం. ఇప్పుడు ప్రతిపక్షంగా...రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇవే అంశాలను తీర్చటంలో మా ఫోకస్ ఉంటుంది. మన రాష్ట్రంలో చాలా కుటుంబాల్లో విద్య, వైద్యం కోసమే 60 శాతం ఆదాయం ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీంతో సేవింగ్స్, ఎమర్జెన్సీ వస్తే ప్రజల దగ్గర డబ్బు ఉంటే పరిస్థితి లేదు. ప్రస్తుతం ప్రభుత్వం ఉచిత విద్య అందిస్తున్నప్పటికీ 75 శాతం ప్రజలు ప్రైవేట్ లోనే చదువుతున్నారు. ప్రైవేట్ లో చదివే వారికి కూడా వారు ఎంత వరకు చదువుతారో అంత వరకు కూడా ఉచిత విద్యను అందిస్తాం. అందరికీ ఉచిత విద్య సాధ్యమే. అందుకు అన్ని లెక్కలు వేసిన తర్వాతే

(మిగతా 2వ పేజీలో)

## పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

::: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




భద్రాద్రి బ్యూరో : రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ముందుగా దుమ్ముగూడెం మండలం బండిరేవు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన, సమగ్ర విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదన్నారు. యంగ్ ఇండియా పథకం కింద నిర్మించనున్న ఈ రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా విద్యార్థులకు విద్యతో పాటు వసతి, పోషకాహారం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఆధునిక తరగతి గదులు, సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయం, క్రీడా మైదానాలు, హాస్టల్ వసతులతో ఈ విద్యాసంస్థ నిర్మించబడుతుందని పేర్కొన్నారు. ఈ పాఠశాల నిర్మాణం పూర్తయిన అనంతరం స్థానికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చి వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు. అనంతరం దుమ్ముగూడెం మండలంలోని చింతగుప్ప గ్రామం నుండి బురదమడుగు వరకు బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సదుపాయాలను విస్తృతంగా అభివృద్ధి చేయడం ద్వారా గ్రామాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడమే కాకుండా ప్రజల రాకపోకలకు సౌలభ్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ రహదారి పూర్తయిన తర్వాత చింతగుప్ప, బురదమడుగు గ్రామాల మధ్య రాకపోకలు సులభతరం కావడంతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు గణనీయమైన ఉపయోగం ఉంటుందని పేర్కొన్నారు. ములకపాడు గ్రామంలోని మినీ స్టేడియంలో 400 మీటర్ల అథ్లెటిక్ ట్రాక్‌తో కూడిన మినీ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి మంత్రి

(మిగతా 2వ పేజీలో)

# హంగ్ అసెంబ్లీ.. టెన్షన్







చెన్న, మే 2 : తమిళనాడు రాజకీయాల్లో ఇప్పుడు హంగ్ అనే పదం ద్రవిడ కోటలను కుదిపేస్తోంది. గత ఐదు దశాబ్దాలుగా ఏదో ఒక కూటమికి స్పష్టమైన మెజారిటీ ఇచ్చే సంప్రదాయం ఉన్న తమిళ ఓటర్లు, ఈసారి మాత్రం భిన్నమైన తీర్పు ఇవ్వబోతున్నారనే సంకేతాలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ ఎంట్రీతో రాష్ట్రంలో త్రిముఖ పోటీ నెలకొంది. ఒకవేళ ఏ కూటమికి మ్యాజిక్ ఫిగర్ 118 సీట్లు రాకపోతే పరిస్థితి ఎలా ఉంటుందనే దానిపై అనేక సమీకరణాలు చర్చకు వస్తున్నాయి. తమిళనాడులో ప్రస్తుతం డీఎంకే , ఏఐఏడీఎంకే కూటముల మధ్య హోరాహోరీ పోరు సాగగా, విజయ్ తన టీవీకే పార్టీతో ఒంటరిగానే బరిలోకి దిగారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాల ప్రకారం విజయ్ సుమారు 40 నుంచి 60 సీట్లు గెలుచుకునే అవకాశం కనిపిస్తోంది. ఇదే నిజమైతే, రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ ఆఫ్ ప్రజలు

ఆదివారం, మే 3, 2026

# విద్యారంగం.. లోకేష్ మార్క్...

ప్రకటనలపై ఉండేది. కానీ ఈసారి మాత్రం ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల కంటే.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో కూడిన ఫోటోలు పత్రికల్లో కనిపించాయి. భారీ ప్రకటనల రూపంలో ఆకట్టుకున్నాయి. వివిధ ప్రభుత్వ స్కూళ్లలో 550 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలను ప్రభుత్వం గర్వంగా ప్రకటించింది. ఇది కేవలం ఒక ప్రకటన అనుకుంటే పొరపడినట్టే. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే లక్షలాదిమంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు భరోసా.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పాఠశాల విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్నారు నారా లోకేష్. ఆయన చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు ఇప్పుడు క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలు ఇస్తున్నాయి. కేవలం ప్రైవేట్ స్కూళ్లకు మాత్రమే పరిమితమైన క్వాలిటీ విద్యను.. ప్రభుత్వ పాఠశాలల్లోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఆయన అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. డిజిటల్ తరగతులు, నాణ్యమైన విద్యా బోధన, నిరంతర పర్యవేక్షణ వంటి చర్యలతో ప్రభుత్వ స్కూళ్లపై ప్రజల్లో నమ్మకం పెంచగలిగారు నారా లోకేష్. ఎగువ మధ్యతరగతి కుటుంబాలు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా మంచి వాతావరణాన్ని సృష్టించగలిగారు. అందుకు అనుగుణంగా పాఠశాలలను తీర్చిదిద్దగలిగారు.వేటు స్కూళ్లతో ప్రభుత్వ స్కూళ్లు పోటీప్రభుత్వ పాఠశాలలంటే కేవలం పేద విద్యార్థులు చదువుకునే చోటు మాత్రమే కాదని, అక్కడ కూడా అత్యుత్తమ విద్యాబోధన అందుతుందని ఈ ప్రకటనలు నిరూపిస్తున్నాయి. భారీ మార్కులు, ర్యాంకులు కేవలం ఏసీ గదుల్లో చదివితేనే రావు.. నిబద్ధత గల ఉపాధ్యాయులు, మెరుగైన వసతులు ఉంటే ప్రభుత్వ బడిలోనూ స్టేట్ టాపర్స్ తయారవుతారని విద్యాశాఖ ఈ ప్రచారంతో స్పష్టం చేస్తోంది. ముఖ్యంగా, సామాన్య ప్రజల్లో ప్రభుత్వ విద్యావ్యవస్థపై ఉన్న చిన్నచూపును తొలగించి, నమ్మకాన్ని పెంపొందించడానికి ఇవి దోహదపడుతున్నాయి. గతంలో ప్రైవేటు స్కూళ్లలో మార్కులు రావడానికి కారణం వారి విద్యా విధానమే అన్న భ్రమలో తల్లిదండ్రులు ఉండేవారు. కానీ, నేడు ప్రభుత్వ స్కూళ్లలో డిజిటల్ తరగతులు, మెరుగైన మౌలిక సదుపాయాలు మరియు నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల కృషి ఫలితంగా మార్కులు వస్తున్నాయని ప్రభుత్వం గట్టిగా చెబుతోంది. తమ పిల్లల ఫోటోలను ఇలా అధికారిక ప్రకటనల్లో చూసుకోవడం ఆ తల్లిదండ్రులకు జీవితకాలపు గర్వకారణంగా మారుతోంది. ఇది ఇతర విద్యార్థుల్లో కూడా పోటీ తత్వాన్ని, తాము కూడా సాధించగలమన్న ఆత్మవిశ్వాసాన్ని పెంచుతోంది.



### ప్రభుత్వ ప్రయత్నానికి ప్రశంసలు

ఈ ప్రయత్నం కేవలం ప్రచారానికి మాత్రమే పరిమితం కాకుండా, ఒక సామాజిక మార్పుకు నాంది పలుకుతోంది. ప్రైవేటు సంస్థల దోపిడీకి అడ్డుకట్ట వేయాలంటే ప్రభుత్వ బడులే శరణ్యమని భావించేలా చేస్తోంది. విద్యాశాఖ తీసుకున్న ఈ నిర్ణయంపై మేధావులు, విద్యావేత్తల నుంచి ప్రశంసలు అందుతున్నాయి. కేవలం అధికారుల మీదనే ఫోకస్ పెట్టకుండా, క్షేత్రస్థాయిలో విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడం ద్వారా అటు ఉపాధ్యాయులను, ఇటు విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సహించినట్లు అయింది.వాస్తవానికి గత ఏడాదికంటే పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. గత ఏడాది కంటే 4.15% ఉత్తీర్ణత నమోదు పెరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 5,26,954 మంది ఉత్తీర్ణత సాధించారు. 83.69 శాతం మంది ప్రథమ శ్రేణిలోనే ఉత్తీర్ణులయ్యారు. బాలుర కంటే బాలికలే టాప్ గా నిలిచారు. 2161 పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత నమోదయింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరగడం అందర్నీ ఆకట్టుకుంది. పాఠశాల విద్యాశాఖలో తీసుకున్న చర్యలతోనే ఇది సాధ్యమైంది.

# మా లక్ష్యం సర్వోదయ తెలంగాణ




మేము ప్రకటించాం. 20 ఏళ్లుగా మీరు నన్ను చూస్తున్నారు. ఇచ్చిన మాట, పట్టిన తోవను విడవకుండా ఉన్న వ్యక్తిని. ఇక వైద్యం విషయంలో కూడా ప్రజల డబ్బంతా దానికే ఖర్చు అవుతుందని అన్నారు. ఆరోగ్యశ్రీలో ఇప్పుడు 10 లక్షల వరకు ఇస్తున్నారు. కానీ మొదట్లో 2 లక్షల రూపాయలే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కానీ ఇప్పుడు 10 లక్షలు ఇవ్వటం కూడా సాధ్యమవుతుంది. ఆరోగ్య శ్రీ దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్నారు. విద్యార్థులకు ఫ్రీ మీల్స్ ఉంటే కూడా సాధ్యమా అన్నారు. కానీ అది కూడా సాధ్యమైంది. మన రాష్ట్రంలో క్యాన్సర్ వస్తే డబ్బులు లేక వైద్యం అందక చాలా మంది చనిపోతున్నారు. మూడు లక్షల రూపాయలు కూడా లేక క్యాన్సర్ పేషెంట్లకు వైద్యం చేయించకుండా చాలా కుటుంబాలు సరిపెట్టుకుంటున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల లైఫ్ స్పాన్ పెరుగుతుంటే మనం మాత్రం ఎందుకు ఇలా ఉండాలి? ఎన్ని లక్షలు ఖర్చైనా సరే తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం తెలంగాణ బిడ్డల వైద్యం కోసం వెనుకడుగు వేయదు. ఇక రైతు లేనిదే మనకు జీవితం లేదు. అలాంటి రైతుకు గౌరవం దక్కాలి. తెలంగాణలో రైతన్నకు ఆత్మగౌరవం కోసం తెలంగాణ రక్షణ సేన అన్ని ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికీ కల్లాల దగ్గరే వడ్లు ఉన్నాయి. కొనుగోలు కేంద్రాలు తెరవమని రైతులు ధర్నా చేయాల్సిన పరిస్థితి. అసలు రైస్ ను ఎగుమతి చేసే పరిస్థితి ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. అందుకోసం ఒక కమిటీ ఏర్పాటు చేసి రైతుల పండించే బియ్యాన్ని ఎక్స్ పోర్ట్ చేయవచ్చు. జనంబాటలో మేము ఒక రైతును కలిశాం. నాలుగు రోజులుగా మక్కాలు కొనటం లేదంటూ కొనుగోలు కేంద్రం వద్దనే ఉన్నానని చెప్పారు. ఆ మరుసటి రోజే ఆ రైతు అదే మక్క కుప్పపై కుప్పకూలి చనిపోయాడు. అంటే మన దేశంలో రైతు ప్రాణానికి విలువ లేకుండా పోయింది. ఆ సంఘటన ఇప్పటికీ కూడా నన్ను కలవరపాటుకు గురిచేస్తోందని అన్నారు. రైతన్నలకు మేలు చేసే విషయంలో మేము చాలా సీరియస్ గా పనిచేస్తున్నాం. ఇక మేము ఎంచుకున్న మరో అంశం ఉపాధి. మన రాష్ట్రంలో ఉపాధి అంటే ఒక జోక్ అయిపోయింది. యూత్ ఏం కోరుకుంటున్నారో ప్రభుత్వానికి అర్థం కావటం లేదు. ఇతర దేశాల్లో ప్రభుత్వాలు అక్కడి యూత్ ఆలోచనలు ప్రోత్సహిస్తుండటంతో తక్కువ వయసులోనే వారంతా మిలియనీర్లు అవుతున్నారు. 18-25 ఏళ్ల లోపు ఉన్న జెన్ జీ ని నేను నమ్ముతున్నా. వారి ఆలోచనకు అండగా నిలవాలని మేము అనుకుంటున్నాం. జెన్ జీ తో పాటు 25-45 ఏళ్ల లోపు పాటు మంచి ఆలోచన తో వస్తే వారికి ప్రభుత్వమే 2 లక్షల నుంచి 20 కోట్ల వరకు రుణం ఇస్తుంది. యువత జాబ్ చేయటం కాదు. జాబ్ ఇచ్చేలా సిద్ధం కావాలి. మన దగ్గర నుంచి కూడా ఒక గూగుల్, వాట్సాప్ లాంటి సంస్థలు రావాలి. మన రాష్ట్రంలో అన్ని సంస్థల నుంచి కూడా పదివేల కోట్ల ఆదాయం రావటం లేదు. ప్రభుత్వం దీనిపై సరైన దృష్టి పెడితే ఒకటి, రెండు కంపెనీలు సక్సెస్ అయిన సరే రాష్ట్రానికి చాలా ఆదాయం వస్తుంది. ఉద్యోగాలకు సంబంధించి మొన్న నేను 4 లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్ అంటే చాలా ప్రశ్నలు వచ్చాయి. కానీ ఎస్సీ, ఎస్టీ, ఫిజికల్లీ హ్యాండిక్యాప్ బ్యాక్ లాగ్ పోస్టులు చాలా ఖాళీ ఉన్నాయి. వాటన్నింటినీ నింపి ప్రభుత్వ శాఖలను బలోపేతం చేయాల్సి ఉంది. ఇక సీనియర్ సిటిజన్స్ కోసం కూడా మన దేశంలో ఒక శాఖ ఉండాలని అన్నారు. సీనియర్ సిటిజన్స్ కు ఉన్న హక్కులకు సంబంధించి పోలీసులకు కూడా అవగాహన లేదు. వారి కంప్లైట్ ఇస్తే దాన్ని ప్రత్యేకంగా టేకాఫ్ చేయాల్సి ఉంటుంది. 65 ఏళ్లు దాటి రిటైర్డ్ అయిన ఐఏఎస్, ఐపీఎస్ లకు కూడా బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదు. మంచి ఆరోగ్యం, ఆలోచన విధానం ఉన్న వాళ్లకు రుణాలు ఇవ్వకపోవటం దారుణం. మా ప్రభుత్వం వచ్చాక సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. అదే విధంగా నాలుగు లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు కావాల్సిన అన్ని ప్రణాళికలు మా వద్ద ఉన్నాయని వెల్లడించారు.

### అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ 200 సీట్లకుపైగా

# గెలుచుకోవడం ఖాయం

### ::: ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

బెంగాల్ మే 2 : బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ(టీఎంసీ) 200 సీట్లకుపైగా గెలుచుకోవడం ఖాయమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఎగ్జిట్ పోల్స్ అనేవి స్టాక్ మార్కెట్ను తారుమారు చేసే ప్రయత్నం తప్ప మరేమి కాదన్నారు. వారు, 2021, 2024లో అలాగే చేశారని, ఇప్పుడు మళ్లీ అదే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. శనివారం వర్చువల్‌గా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు.

**'టీఎంసీ కార్యకర్తలపై దౌర్జన్యాలకు పాల్పడ్డారు'**

ఈ సందర్భంగా కేంద్ర సాయుధ పోలీసు బలగాలపై మమత తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల సమయంలో టీఎంసీ కార్యకర్తలపై కేంద్ర బలగాలు దౌర్జన్యాలకు పాల్పడ్డాయని అన్నారు. అలాంటి పరిస్థితులను ఎదుర్కొన్న పార్టీ కార్యకర్తలకు భవిష్యత్తులో తగిన గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. అలాగే, అసెంబ్లీ ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో అవిశ్రాంత పోరాడిన తమ కార్యకర్తలకు మమత అభినందనలు తెలిపారు.

**'దక్షిణ 24 పరగణాల జిల్లాలో రీపోలింగ్'**

మరోవైపు, దక్షిణ 24 పరగణాల జిల్లాలోని కొన్ని పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ కొనసాగుతోంది. రెండో దశ పోలింగ్ సందర్భంగా డైమండ్ హార్బర్ నియోజకవర్గం పరిధిలోని ఫల్తా ప్రాంతంలోని కొన్ని బూత్‌లలో బీజేపీ అభ్యర్థికి ఓటు వేయకుండా అడ్డుకున్నారని బంగాల్ బీజేపీ సహ ఇన్‌ఛార్జి అమిత్ మాల్వీయా ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం కొన్ని కేంద్రాల్లో మళ్లీ రీపోలింగ్ నిర్వహిస్తోంది. మగ్రహాట్ పశ్చిమ అసెంబ్లీ పరిధిలోని 11 పోలింగ్ కేంద్రాల్లో మధ్యాహ్నం 3 గంటల వరకు 72.5 శాతం పోలింగ్ నమోదైంది. డైమండ్ హార్బర్ అసెంబ్లీ పరిధిలోని నాలుగు కేంద్రాల్లో 72.36 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా 72.43 శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు.

**పోలింగ్ బూత్ సమీపంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్తో భద్రత**

రీపోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ బూత్ సమీపంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) సిబ్బందిని భారీగా మోహరించారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్‌ను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. కోల్‌కతాలోని ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి కూడా పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తున్నారు.

**ఆసక్తికర అంచనాలతో ఎగ్జిట్ పోల్స్ విడుదల**

ఇదిలా ఉండగా, బంగాల్ ఎన్నికలపై విడుదలైన పలు ఎగ్జిట్ పోల్స్ ఆసక్తికర అంచనాలను వెల్లడించాయి. ఎక్కువ సర్వేలు బీజేపీకి ఆధిక్యం ఉంటుందని అంచనా వేశాయి. చాణక్య స్ట్రాటజీస్ సర్వే ప్రకారం, 294 స్థానాలున్న బంగాల్ అసెంబ్లీలో బీజేపీ 150 నుంచి 160 స్థానాలు గెలుచుకుని మెజారిటీ సాధించే అవకాశముందని తెలిపింది. టీఎంసీకి 30 నుంచి 40 స్థానాలు, అలాగే, ఇతరులకు ఆరు నుంచి 10 సీట్లు మాత్రమే గెలుచుకుంటారని అంచనా వేసింది.



# మే నెలలో ఎండలు, వడగాల్పుల తీవ్రత

### ::: భారత వాతావరణ శాఖ వెల్లడి

న్యూ డిల్లి మే 2 : మే నెలలో నమోదయ్యే ఉష్ణగ్రతలపై భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కీలక విషయాలను వెల్లడించింది. ఈ నెలలో ఎండలు, వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉం టుందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర హెచ్చరించారు. సాధారణంగానే మే నెలలో దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి. అయితే, ఈ ఏడాది కొన్ని నిర్దిష్ట ప్రాంతాల్లో వడగాల్పుల తీవ్రత సాధారణం కంటే ఎక్కువగా ఉంటుందని మృత్యుంజయ్ తెలిపారు. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని దిగువ ప్రాంతాల్లో ఎండల తీవ్రత పెరుగుతుంది ఐఎండీ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో సముద్రపు తేమతో కూడిన వేడి గాలి ఎక్కువగా ఉక్కపోత ఉండొచ్చని చెప్పింది. గుజరాత్, మహారాష్ట్రలోని విదర్భ, మరాఠ్వాడా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిని దాటే అవకాశం ఉందని వివరించింది. ఈసారి మే నెలలో పగటి పూట మాత్రమే కాదు, రాత్రి సమయాల్లో కూడా వేడి ఎక్కువగా ఉంటుందని ఐఎండీ వెల్లడించింది. దేశంలోని మెజారిటీ ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు (రాత్రి వేళలు) సాధారణం కంటే ఎక్కువగా నమో దవుతాయని చెప్పింది. దీనివల్ల రాత్రిపూట కూడా ఉక్కపోత అధికంగా ఉంటుందని వెల్లడిం చింది. పంజాబ్, రాజస్థాన్లోని కొంత భాగం, మధ్య భారతం, దక్షిణ ద్వీపకల్పంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంగా లేదా అంతకంటే తక్కువగా నమో దయ్యే అవకాశం ఉందని వివరించింది. ఇదే సమయంలో నైరుతి రుతుపవనాలపై కూడా ఐఎండీ చల్లటి కబురు అందించింది. ఈసారి నైరుతి రుతుపవనాలు ముందుగానే వచ్చే అవకాశం ఉందని, మే 14 నుంచి 16వ తేదీ మధ్యలో రుతుపవనాలు అండమాన్, నికోబార్ దీవులను తాకే అవకాశం ఉందని చెప్పింది. ఇది సాధారణ సమయం కంటే కొంచెం ముందే కావడం గమనార్హం. దీంతో మే నెలలో దేశవ్యాప్తంగా సగటు వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. దక్షిణాది రాష్ట్రాలు, పశ్చిమ భారతంలో మంచి వర్షాలు కురిసినప్పటికీ, ఈశాన్య రాష్ట్రాలు, తూర్పు మధ్య భారతంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నాయని తెలిపింది.

### ఈ నెల 10న ప్రధాని

## తెలంగాణ పర్యటన: బీజేపీ రామచంద్రరావు

చేపడుతున్నారు. భవిష్యత్తులో వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ, ఎయిర్పోర్ట్ వంటి మరిన్ని ప్రాజెక్టులు కూడా రాబోయే దశలో అమలులోకి తీసుకువస్తారని అన్నారు. ఇక రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దుర్భరంగా మారింది. నెల మొదటి తేదీకి జీతాలు అందకపోవడం, టీచర్లకు వేతనాలు ఆలస్యమవడం వంటి సమస్యలు కొనసాగుతున్నాయి. 2015 తర్వాత పీఆర్సీ బకాయిలు ఇంకా పెండింగ్లోనే ఉన్నాయి. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన ప్రయోజనాలు కూడా ఆలస్యంగా అందుతున్నాయి. హైకోర్టు జోక్యం చేసుకున్న తర్వాతే, నాలుగు వారాల్లోగా ఇవ్వాల్సిందేనని కోర్టు మొట్టికాయలు వేస్తే గాని కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం రాలేదు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తుంది. ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో కూడా ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి. ఉద్యోగులను కార్పొరేషన్ సిబ్బందిగా కాకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలి. గత ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చలేదు. ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే మార్గంలో నడవకూడదు. ప్రకటనలు చేయడం కాకుండా, వెంటనే అమలు చేయడం అవసరం. కార్మిక సంఘాల పోరాటంతో ప్రభుత్వం కొంత వెనక్కి తగ్గి ప్రకటన చేసినప్పటికీ, పూర్తి స్థాయిలో అమలు జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు విషయంలో ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. ప్రజలు ఇప్పటికీ ఆ హామీల అమలుకై ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా రైతుల పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉంది. నేను స్వయంగా పలు వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించాను. అక్కడ వరి ధాన్యం కుప్పలుగా పేరుకుపోయి ఉండటం, వర్షాల వల్ల పంట నష్టపోవడం వంటి దృశ్యాలు కనిపించాయి. సరైన సమయంలో లారీలు, ట్రక్కులు అందుబాటులో లేకపోవడం వల్ల ధాన్యం లిఫ్టింగ్ ఆలస్యమవుతోంది.కొన్ని చోట్ల రైస్ మిల్లర్లు, మధ్యవర్తులు మరియు కొందరు అధికారులు కలిసి రైతులను నష్టపరుస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (మీస్రా) కంటే తక్కువ ధరకు రైతులు తమ పంటను అమ్ముకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇది పూర్తిగా అన్యాయం. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని రైతుల సమస్యలను పరిష్కరించాలి.వరి రైతులే కాకుండా, మొక్కజొన్న రైతులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి పంటలను కూడా ప్రభుత్వం మీస్రా ప్రకారం కొనుగోలు చేయాలి. రైతులకు న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత. కాబట్టి రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# హంగ్ అసెంబ్లీ.. టెన్షన్

ఆయన మద్దతు అనివార్యమవుతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక మూడో శక్తి ప్రభుత్వ భవితవ్యాన్ని శాసించే స్థాయికి చేరడం ద్రవిడ రాజకీయాల్లో పెను మార్పుగా చెప్పవచ్చు.ఒకవేళ హంగ్ ఏర్పడితే ప్లాన్ బి కింద డీఎంకే ఎవరితో జతకడుతుందనేది ఆసక్తికరం. ప్రస్తుతం కాంగ్రెస్, కమ్యూనిస్టులతో కూడిన బలమైన కూటమి డీఎంకేకు ఉన్నప్పటికీ, మెజారిటీకి కొద్దిపాటి దూరంలో ఆగిపోతే విజయ్ మద్దతు కోరడం మినహా స్టాలిన్‌కు మరో మార్గం ఉండదు. అయితే, విజయ్ తన ప్రచారంలో డీఎంకేను రాజకీయశత్రువుగా ప్రకటించారు. ఏఐఏడీఎంకేను పెద్దగా విమర్శించలేదు. కాబట్టి, కేవలం అధికార భాగస్వామ్యం ఇస్తే తప్ప ఆయన డీఎంకేకు మద్దతు ఇచ్చే అవకాశం లేదని విశ్లేషకులు భావిస్తున్నారు. ఏఐఏడీఎంకే వ్యూహం భిన్నంగా ఉంది. ఒకవేళ డీఎంకేను గద్దె దించడమే లక్ష్యమైతే, విజయ్ తో కలిసి ఏఐఏడీఎంకే ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలను కొట్టిపారేయడం లేదు. కానీ, ఇక్కడ సీఎం పదవి ఎవరికి దక్కుతుందనేది ప్రధాన పేచీగా మారుతుంది. ఎడప్పాడి పళనిస్వామి తన సీనియారిటీని పణంగా పెట్టి విజయ్‌కు సీఎం పదవి ఇస్తారా? లేక విజయ్ త్యాగం చేసి కింగ్ మేకర్‌గా ఉంటారా? అనేది పెద్ద ప్రశ్న. విజయ్ తన క్యాడర్‌కు ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలో వాటా ఖచ్చితంగా అడుగుతారని తెలుస్తోంది.ఈ సమీకరణాల మధ్య విజయ్ పాత్ర కింగ్ మేకర్ కంటే కింగ్ స్థాయికి పెరిగినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఒకవేళ డీఎంకే, ఏఐఏడీఎంకే రెండు కూటములకు దాదాపు సమానంగా సీట్లు వచ్చి, విజయ్ పార్టీ బ్యాలెన్సింగ్ పవర్‌గా నిలిస్తే.. ఆయన తన పార్టీ మద్దతుతో సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు కూడా ప్రయత్నించవచ్చు. విపక్షాలు తనను బలపరిచేలా ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంది. అయితే, భావజాలం పరంగా విజయ్ సెక్యులర్ సోషల్ జస్టిస్ ' నినాదాన్ని ఎత్తుకోవడంతో ఆయన బీజేపీ మద్దతు ఉన్న ఏ కూటమికైనా దూరంగా ఉంటారనే చర్చ జరుగుతోంది. మే 4న వెలువడే ఫలితాలు తమిళనాడులో మూడో ప్రత్యామ్నాయంగా బలంగా తెరపైకి వస్తోంది. ఒకవేళ హంగ్ ఏర్పడితే, అధికారం కోసం జరిగే తెరవెనుక బేరసారాలు రాష్ట్ర రాజకీయాలను అస్థిరపరిచే ప్రమాదం ఉంది. విజయ్ వంటి కొత్త నాయకుడు పాత తరం ద్రవిడ పార్టీల మధ్య ఎలా నెట్టుకొస్తారో, ఎవరికి మద్దతు ఇచ్చి తన రాజకీయ భవిష్యత్తును కాపాడుకుంటారో చూడటం ఇప్పుడు అత్యంత ఉత్కంఠభరితంగా మారింది

# పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

శంకుస్థాపన చేశారు. గ్రామీణ యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మినీ ఇండోర్ స్టేడియంలో కల్పించిన సదుపాయాలను జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్టులో మంత్రి, కలెక్టర్ కలిసి షటిల్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రతి అర్హులైన కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు కూడా అభివృద్ధి ఫలాలు చేరేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు గృహ సౌకర్యాలు కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని, మొదటి విడత విజయవంతంగా పూర్తయిందని, రెండో విడతను త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. రైతుల సంక్షేమంపై మాట్లాడుతూ ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహిస్తూ వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రామీణాభివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లే దిశగా రహదారులు, విద్య, ఆరోగ్యం, క్రీడా రంగాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకుంటోందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశల వారీగా అందిస్తూ సమగ్ర అభివృద్ధి సాధనలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# కేసీఆర్‌తో తనకు సైద్ధాంతిక విభేదాలు మాత్రమే

హైదరాబాద్ : భవిష్యత్తులో అధికారంలోకి వస్తే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తానని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తెలిపారు. దీ=హాలో జరిగిన తప్పులను మాజీ సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినా, తాను మరింత గట్టిగా పోరాడలేకపోయానని అందుకే ప్రజలకు క్షమాపణ చెప్పానని అన్నారు. తాను అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే అమరవీరుల స్థూపానికి కట్టేసి రాళ్లతో కొట్టాలని వ్యాఖ్యానించారు. సమాజంలో మార్పు తీసుకువస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ు=హా చీఫ్ కవిత తన తండ్రి కేసీఆర్‌తో విభేదాలపై స్పందించారు. తాను బీఆర్ఎస్ అధ్యక్షుడిని మాత్రమే విమర్శించానని, తన తండ్రిని కాదని ఆమె స్పష్టం చేశారు. తల్లిదండ్రులకు తన పూజలో మొదటి స్థానం ఉంటుందని, నాన్నగా ఆయన లేకపోతే తనకు జన్మ లేదని తెలిపారు. కేసీఆర్‌తో తనకు కేవలం సైద్ధాంతిక విభేదాలు మాత్రమే ఉన్నాయని, వ్యక్తిగతంగా ఎటువంటి సమస్యలు లేవని కవిత తేల్చిచెప్పారు.



## సిలికాన్ వాలీలో ‘మన’ ఫ్యామిలీ కనెక్ట్ వేడుక ఘనంగా

# మున్నూరు కాపు ఐక్యతకు కొత్త దిశ

ఫ్రీమాంట్, కాలిఫోర్నియా (వాయిస్ టుడే): Munnuru Kapu Association of North America (MANA) ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఫ్రీమాంట్ నగరంలో నిర్వహించిన “ఫ్యామిలీ కనెక్ట్” కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. దాదాపు 100 మంది కుటుంబ సభ్యులు, అతిథులు పాల్గొన్న ఈ వేడుక యువత నుంచి వృద్ధుల వరకు అన్ని తరాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, సమాజం--సంస్కృతి--అనుబంధాలను ప్రతిబింబించింది.



సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. రీజినల్ కోఆర్డినేటర్ వినయ్ మారిషెట్టి, బోర్డ్ ఆఫ్ ట్రస్టీ దీపికా మారిషెట్టి పాల్గొని బే ఏరియా బృందాన్ని పరిచయం చేశారు. ‘మన’ తొలి మహిళా అధ్యక్షురాలు రమ ముడిచింతల, సలహాదారు అనిల్ ముడిచింతల, బోర్డ్ చైర్ రమేష్ నల్లవోలు తదితరులు హాజరై కార్యక్రమానికి మరింత ఆత్మీయతను తీసుకొచ్చారు.

భారతీయ, తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే శాస్త్రీయ నృత్యాలు, సంగీత ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కుటుంబ పరిచయాల అనంతరం ఏర్పాటు చేసిన విందు అందరినీ ఆకట్టుకుంది. “అపరిచితులుగా వచ్చి కుటుంబ సభ్యులుగా వెళ్లాం” అనే భావనతో పాల్గొన్నవారు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గూగుల్ , ఇంటెల్ , NVIDIA, బ్రాడకామ్ , ఒరాకిల్ , అట్లాసియన్ , సేల్స్‌ఫోర్స్ వంటి అంతర్జాతీయ సంస్థల్లో పనిచేస్తున్న నిపుణులు పాల్గొని, వృత్తిపరమైన సంబంధాలతో పాటు కుటుంబ అనుబంధాల ప్రాముఖ్యతను వివరించారు.

రమ ముడిచింతల మాట్లాడుతూ మహిళలు నాయకత్వంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కోవిడ్ సమయంలో ‘మన’ అందించిన సేవలను, వివాహం, ఇమ్మిగ్రేషన్, విద్య రంగాల్లో సంస్థ చేస్తున్న కృషిని ప్రశంసించారు. రమేష్ నల్లవోలు సంస్థ 12 ఏళ్ల ప్రయాణాన్ని వివరించి, సభ్యుల సహకారంతో బలమైన వేదికగా ఎదిగిందన్నారు.

రవి కాసం, దీపికా మారిషెట్టి తదితరులు ‘మన’ ఒక నెట్‌వర్కింగ్ వేదికగా ప్రారంభమై ఇప్పుడు పెద్ద కుటుంబంగా మారిందని పేర్కొన్నారు. ఆనంద్ గుండు సమాజ ఐక్యతను, మోహన్ రావు రావులపాటి వ్యాపార అవకాశాల అన్వేషణను ప్రోత్సహించారు. భారీ స్పందన దృష్ట్యా ఇటువంటి కార్యక్రమాలను ఏడాది పొడవునా నిర్వహించాలని నిర్వాహకులు నిర్ణయించారు. బే ఏరియా సభ్యులు, వాలంటీర్లు చేసిన కృషికి అధ్యక్షురాలు రమ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తర అమెరికాలో మున్నూరు కాపు సమాజాన్ని ఐక్యంగా ఉంచడంలో ‘మన’ కీలక పాత్ర పోషిస్తూ, సంస్కృతి పరిరక్షణ, నాయకత్వ వికాసం, వృత్తిపరమైన నెట్‌వర్కింగ్‌కు బలమైన వేదికగా కొనసాగుతోంది అని తెలిపారు.



# స్వర్గస్తులైన తల్లిదండ్రులకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కుటుంబంతో కలిసి ఘన నివాళులు

హైదరాబాద్ (వాయిస్ టుడే) : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సోదరులు, కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి స్వర్గస్తులైన తల్లిదండ్రులు నారాయణ--వెంకటనర్సమ్మలకు ఘనంగా నివాళులర్పించారు. వద్దిరాజు కిషన్, వద్దిరాజు దేవేందర్, వద్దిరాజు రవిచంద్ర, వద్దిరాజు వెంకటేశ్వర్లు తమ మాతృమూర్తి వెంకటనర్సమ్మ 12వ వర్థంతి (తద్దినం, ఆబ్దికం) సందర్భంగా శనివారం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి గ్రామంలో పూజలు నిర్వహించి పిండ ప్రదానం చేశారు. అనంతరం తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన స్మృతి వనాన్ని సందర్శించి కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి శ్రద్ధాంజలి ఘటించారు. నారాయణ--వెంకటనర్సమ్మ చిత్రపటాలకు వద్దిరాజు కమలమ్మ, కిషన్--శశిరేఖ, దేవేందర్--ఇందిర, రవిచంద్ర, వెంకటేశ్వర్లు--ఉమా మహేశ్వరి, మోహన్--వాసవి, సంగిశెట్టి శంకర్, సంగిశెట్టి ప్రభాకర్, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, సంగిశెట్టి రాంమూర్తి--పద్మలు తదితరులు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే వద్దిరాజు శ్రీనివాస్, నిఖిల్ చంద్ర, నాగరాజు, గిరినందన్, శ్రీనివాస్ (గడ్డి) తదితరులు కూడా చిత్రపటాలకు పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వద్దిరాజు సోదరులు సుమారు 60 మంది బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులతో పాటు పారితోషికం అందజేసి వారి ఆశీస్సులు పొందారు. తమ మాతృమూర్తి వెంకటనర్సమ్మ వర్థంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 600 మంది పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నాయకులు కీ. శే.అంపాల పద్మారెడ్డికి ఘన నివాళులు అర్పించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీ ఎస్ ఎస్ ప్రభాకర్



నాచారం (వాయిస్ టుడే):నాచారం డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కీ. శే. అంపాల పద్మారెడ్డి ప్రధమ వర్ధంతి సందర్భంగా వారినివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్వీ ఎస్ ఎస్ ప్రభాకర్. ఈ సందర్భంగా వారు పద్మారెడ్డి పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. వారు లేని లోటు పార్టీ కి నాచారం ప్రజలకు తీరనిది అని తెలియచేసారు.ఆ భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాధించాలని కోరారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరిగే కృష్ణ, మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణ గౌడ్, మరియు ఇతర నాయకులు మిత్రులు పాల్గొని పద్మారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, బిరధార్ హన్మంత్,గందమళ్ళ గోపి, చింటూ,అపర్ణ గౌడ్,మంజులవాని, పార్వతి, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## తార్నాక శ్రీ చైతన్యకు పదో తరగతిలో 100% ఫలితాలు

### పదవ తరగతి ఫలితాలలో తార్నాక శ్రీ చైతన్య విద్యార్థుల ఘన విజయం

నాచారం (వాయిస్ టుడే):తార్నాక శ్రీ చైతన్య స్కూల్ పదో తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. గీతార్థ, శ్రీజ 586 మార్కులతో టాప్‌లో నిలిచారు. తర్వాత స్థానాలలో రోహన్ ప్రభాత్ 580, వరుణ్,నవదీప్ లు 579, జైన 578, రాగిద్ది నాగ సహస్ర 573 మార్కులు సాధించారు. 57 మంది విద్యార్థులు 500 పైగా మార్కులకు పైగా సాధించడం విశేషం. శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు మొత్తం 100 శాతం ఉత్తీర్ణత సాధించడం మరో విశేషం. ఈ కార్యక్రమంలో నారాయణగూడ ఏజీఎం మొగల్ నూర్ మహమ్మద్ అలీ పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమిష్టి కృషితోనే ఇలాంటి ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని పాఠశాల ప్రిన్సిపల్ ప్రశాంతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ వెంకటేష్, కోఆర్డినేటర్స్ పుల్లారావు రాజేంద్రప్రసాద్, డీన్ సృజన్, సి ఇన్చార్జ్ కనకరాజు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 4.28కోట్ల కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నాగారం, మే 2 :-(వాయిస్ టుడే)కీసరలోని కెబిఆర్ కన్వెన్షన్ సెంటర్ లో శనివారం నిర్వహించిన ప్రజా పాలన - ప్రగతి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చెక్కులు పంపిణీ చేశారు. 384 లబ్ధిదారులకు గాను రూ. 4 కోట్ల 28 లక్షల విలువైన కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసారు. ఈ చెక్కులను మేడిపల్లి, మేడ్చల్, కీసర, ఘటకేసర్, శామీర్ పేట, కాప్రా, మూడు చింతపల్లి మండలాల లబ్ధిదారులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వజ్రేష్ యాదవ్, సుధీర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



## కీసరగుట్టలో రెడ్డి భవన నిర్మాణానికి విరాళం

నాగారం, మే 2:-(వాయిస్ టుడే): ప్రసిద్ధ దైవక్షేత్రం కీసరగుట్టలో రెడ్డి భవన నిర్మాణం కొరకు ఉమ్మడి కీసర మండల మాజీ జెడ్పిటిసి ముప్పురామిరెడ్డి ఒక లక్ష రూపాయలు విరాళంగా శనివారం నిర్మాణ కమిటీకి అందజేసారు. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కీసరగుట్ట రెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు రామిడి ప్రభాకర్ రెడ్డి, భూదాత గుర్రం మల్లారెడ్డి, పన్నాల బాల్ రెడ్డి, నల్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాయిస్
హైదరాబాద్
ఆదివారం 3 మే 2026



## విజయ ట్రామా కేర్ సెంటర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

నాగారం, మే 2:-(వాయిస్ టుడే): చెరియాల్ ఎక్స్ రోడ్ సమీపంలో విజయ ట్రామా కేర్ సెంటర్ ఎదుట తమ ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ చలివేంద్రం ప్రారంభ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టీ ధర్మేందర్, ఉప సర్పంచ్ జి తిరుమలరెడ్డి, ఇంకా కే కృష్ణ యాదవ్, ఎస్ శ్రీనివాస్ గౌడ్, ఎస్ హన్మంత్ రెడ్డి, ఎం రాజు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలివేంద్రం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఎండకాలంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం, దాహం తీర్చడం మరియు ప్రజలను హైడ్రేట్‌గా ఉంచడం. ఇది ప్రయాణికులు, కార్మికులు మరియు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విజయ ట్రామా కేర్ సెంటర్ ఎల్లప్పుడూ ప్రజల ఆరోగ్య సేవలకు ప్రాధాన్యం ఇస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. సమాజానికి సేవ చేయడం మా లక్ష్యం అనే నినాదంతో ఈ చలివేంద్రం ప్రారంభించబడిందని కేర్ ప్రతినిధులు పేర్కొన్నారు.



## రసాయన శాస్త్రంలో నగరపు లక్ష్మీకుమారికి పీహెచ్.డీ.

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని నగరపు లక్ష్మీకుమారి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'క్లోఫరాబైన్, డెసిటాబైన్, బెలినోస్టాట్, బోర్టెజోమిబ్ తయారీలో కీలక మధ్యస్థ పదార్థాలు, క్రియాశీల ఔషధ పదార్థాల (ఏపీఐ) సంశ్లేషణకు అధునాతన విధానాల'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.

ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిత్తలూరి సుధాకర్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ కుమారి చేసిన డాక్టరల్ పరిశోధన, కీలకమైన ఔషధ మధ్యస్థ పదార్థాలు, క్రియాశీల ఔషధ పదార్థాల (ఏపీఐల) సంశ్లేషణ కోసం వినూత్న, సమర్థవంతమైన వ్యూహాలను అందిస్తుందన్నారు. ఈ అధ్యయనం తేలికపాటి చర్య పరిస్థితులలో తక్కువ ఖర్చుతో కూడిన కారకాలను వినియోగించడం ద్వారా, పారిశ్రామిక వినియోగానికి అనువైన వేగవంతమైన, అధిక దిగుబడినిచ్చే, విస్తరించదగిన ప్రక్రియలను సూచిస్తోందని తెలిపారు. డాక్టర్ కుమారి పరిశోధన, క్యాన్సర్ నిరోధక మందుల అభివృద్ధికి గణనీయమైన అవకాశాలను అందించే ఆచరణాత్మక, పారిశ్రామిక-ఆధారిత సంశ్లేషణ పద్ధతులను పరిచయం చేస్తుందన్నారు. ప్రాణాలను కాపాడే ఈ చికిత్సా విధానాల తయారీలో ఎదురయ్యే కీలక సవాళ్లను పరిష్కరించడం ద్వారా, ఆమె పరిశోధన ఔషధ రసాయన శాస్త్రం, ఔషధ తయారీ రంగాలలో పురోగతికి గణనీయంగా దోహదపడుతుందని వెల్లడించారు. డాక్టర్ లక్ష్మీకుమారి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ కుమారి సాధించిన ఈ విజయం ఆమె అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తుందని, క్యాన్సర్ చికిత్సల భవిష్యత్తుకు ఒక విలువైన తోడ్పాటును అందిస్తుందన్నారు.



## భక్తి శ్రద్ధలతో హిందూ సమ్మేళనము

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : భారతి నగర్ డివిజన్ ఎల్ఐజీ బస్ స్టాప్ సమీపంలోని శ్రీ పంచముఖి హనుమాన్ ఆలయం వద్ద నిర్వహించిన హిందూ సమ్మేళనము కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో నిర్వహించిన వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఆమె ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి ఆమె భక్తి పరవశంలో పాల్గొని, కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. హిందూ సమ్మేళనము సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పూజలు, హారతులు, ఆధ్యాత్మిక ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించబడగా, ప్రాంతం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు, వాలంటీర్లను సింధు ఆదర్శ్ రెడ్డి అభినందిస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అడుగుల ఎత్తుకంటే పైగా ఉన్న శిఖరాలను అధిరోహించడం ఆయన క్రమశిక్షణ, ధైర్యం.. అభిరుచికి నిదర్శనం

### ఎమ్మెల్యే భండారి లక్ష్మా రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- సిమ్ లైన్ ఫిట్నెస్ వ్యవస్థాపకుడు, ఐరన్‌మ్యాన్,ఎండ్యూరెన్స్ అథ్లెట్ మౌంటెనీర్ అయిన కలాలి జయసింహ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎత్తైన పర్వతాలను అధిరోహిస్తూ భారతదేశానికి గౌరవాన్ని తీసుకువస్తున్నారు. జయసింహ ఆఫ్రికాలోని కిలిమంజారో, యూరప్‌లోని ఎల్బ్రస్, అర్జెంటీనాలోని అకాంకాగువా వంటి కఠినమైన శిఖరాలను విజయవంతంగా అధిరోహించారు. అంతేకాకుండా, నేపాల్ మరియు లడాఖ్ ప్రాంతాల్లో అనేక క్లిష్టమైన పర్వత యాత్రలను పూర్తి చేశారు. 23,000 అడుగుల ఎత్తుకంటే పైగా ఉన్న శిఖరాలను అధిరోహించడం ఆయన క్రమశిక్షణ, ధైర్యం మరియు అభిరుచికి నిదర్శనం.తన ఈ విజయాలను ఎమ్మెల్యే భండారి లక్ష్మా రెడ్డి కి అంకితం చేయడం ద్వారా ఆయన తన కృతజ్ఞతను వ్యక్తం చేశారు. ఈ ప్రయాణంలో ప్రోత్సాహం మరియు సహకారం అందించిన నాచారం కార్పొరేటర్ సాయిజన్ శేఖర్ గారి పాత్ర కూడా విశేషమైనది.ఇటీవల జయసింహ ప్రముఖ నాయకుడు కే.టి. రామారావు ( కేటీఆర్ ) ని కలిసిన సందర్భంలో, ఆయన సాధించిన విజయాలను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మౌంట్ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించే లక్ష్యానికి తన మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా జయసింహ మాట్లాడుతూ.. "నా ప్రయాణం కేవలం పర్వతాలను ఎక్కడం కోసం కాదు, ప్రతి ఒక్కరినీ వారి పరిమితులను అధిగమించేందుకు ప్రేరేపించడం కోసం. మా నాయకుల మరియు మద్దతుదారుల సహకారంతో, ప్రపంచంలోనే అత్యున్నత శిఖరమైన మౌంట్ ఎవరెస్ట్‌పై భారతదేశాన్ని ప్రాతినిధ్యం వహించాలని సంకల్పించాను" అన్నారు. సిమ్ లైన్ ఫిట్నెస్ ద్వారా జయసింహ గారు యువత మరియు ప్రజల్లో ఫిట్‌నెస్, క్రమశిక్షణ మరియు మానసిక ధైర్యం పై అవగాహన పెంచుతున్నారు. ఆయన విజయాలు, కృషి ఉంటే ఏ శిఖరాన్నైనా అధిరోహించగలమనే సందేశాన్ని ఇస్తున్నాయి. రాబోయే మౌంట్ ఎవరెస్ట్ యాత్ర ఆయన ప్రయాణంలో మరో ముఖ్య ఘట్టంగా నిలవనుంది. తెలంగాణ రాష్ట్రం మరియు దేశవ్యాప్తంగా ఉన్న అభిమానుల ఆశలు, గర్వాన్ని ఈ యాత్ర ప్రతిబింబించనుంది.

## చిన్నారులకు సమ్మర్ క్యాంపులతో ఎన్నో లాభాలు

### ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్‌రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- చిన్నారులకు సమ్మర్ క్యాంపులతో ఎన్నో రకాల ప్రయోజనాలున్నాయని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సమ్మర్ క్యాంపులతో విజ్ఞనం, వినోదం, వికాసం వంటివి పొందవచ్చన్నారు. ఉప్పల్‌లోని బెయోర్షబా ఏజీ చర్చిలో సీబీసీ సమ్మర్ క్యాంపుకు ముఖ్యఅతిథిగా రజితాపరమేశ్వర్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా క్యాంపులోని చిన్నారులను ఉద్దేశించి మాట్లాడారు. క్యాంపుతో కొత్త నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. ఇదే కాకుండా సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, స్వతంత్రత కూడా పెరుగుతుందన్నారు. వీటన్నింటికంటే అతి ప్రధానంగా స్క్రీన్ టైం కూడా తగ్గుతుందన్నారు. అంటే ఇళ్లల్లో టీవీలకు, సెల్‌ఫోన్లకు కూడా దూరంగా ఉండటంతో ఎన్నో లాభాలున్నాయన్నారు.ఈ సందర్భంగా వివిధ రంగాలలో ప్రతిభ కనపరిచిన చిన్నారులకు బహుమతులను, సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్,సల్ల ప్రభాకర్ రెడ్డి,పాల్గొన్నారు.

## హబ్సిగూడలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం



నాచారం (వాయిస్ టుడే):హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని హబ్సిగూడ కాకతీయ నగర్ లోని మహంకాళి శ్రీరామ మందిరం ఆలయంలో ఘనంగా నిర్వహించారు. హిందూ సమ్మేళనంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ప్రవచనకర్త డా. గరికపాటి నరసింహారావు ముఖ్యఅతిథిగా హాజరై భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం రామాయణం మహాభారతంలోని నీతి వాక్యాలను భక్తులకు క్షుణ్ణంగా వివరించారు. హిందువులు ఐక్యమత్యంతో జీవించాలని, సంస్కృతి సంప్రదాయాలను, ఆచారాలను భవిష్యత్తు తరాలకు అందించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హిందువులు పెద్ద సంఖ్యలో హాజరై గరికపాటి ప్రసంగాన్ని ఆసక్తిగా ఆలకించారు.



## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలతో కేటీఆర్ కీలక సమావేశం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- నంది నగర్ నివాసంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలతో సమావేశం నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.సహచర ఎమ్మెల్యే లతో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..జిల్లాలో పార్టీ బలోపేతం, రానున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం, కమిటీల నిర్మాణం వంటి అంశాలపై చర్చ..దీంతోపాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చ..స్థానిక సంస్థల ఎన్నికల్లో (పంచాయతీ, మున్సిపల్) మంచి విజయాలు నమోదు చేసిన పార్టీ నేతలకు అభినందనలు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని సూచన. రానున్న కార్పొరేషన్ ఎన్నికలకు సమాయత్తం కావాలన్న కేటీఆర్.



శనివారంరోజు హబ్సిగూడలో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు, అలాగే హబ్సిగూడ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, కైలాసపతి గౌడ్, సుద్దాల నాని, వినోద్, అభి తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని రుద్రారం వార్డులో కో-ఆప్షన్ ఎన్నికలు

పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని రుద్రారం వార్డులో నిర్వహించిన కో-ఆప్షన్ ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సభ్యులకు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మరియు పటాన్‌చెరు మాజీ ్గ్రాజ గడీల శ్రీకాంత్ గౌడ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో రుద్రారం వార్డు కార్యాలయంలో జరిగిన కో-ఆప్షన్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యాయి. ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిర్వహించిన ఈ ఎన్నికల ద్వారా కొత్త సభ్యులు ఎన్నిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, పటాన్‌చెరు మాజీ్గ్రాజ గడీల శ్రీకాంత్ గౌడ్‌కి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కొత్తగా ఎన్నికైన సభ్యులు కట్టుబడి పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించి, పారదర్శక పాలన అందించాల్సిన బాధ్యత వారిపై ఉందని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా వంటి అంశాల్లో సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఇస్నాపూర్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో



ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని గడీల శ్రీకాంత్ గౌడ్ కోరారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించిన అధికారులను కూడా ఆయన అభినందించారు.

### ఇస్నాపూర్ నూతన కో ఆప్షన్ సభ్యులు

1) వీరారెడ్డి గారి విష్ణువర్ధన్ రెడ్డి (చిట్కుల్ మాజీ ఉపసర్పంచ్) ఓసీ జనరల్

2) బండ సోనియా (ఇస్నాపూర్ మాజీ వార్డు సభ్యురాలు) జనరల్ మహిళా

3)మహమ్మద్ నిజాముద్దీన్ బాబా (మైనారిటీ పురుషుడు) ఇస్నాపూర్

4)ఆసియా బేగం (మైనారిటీ మహిళా)రుద్రారం

ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ మోటే సుమలత, మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్,కౌన్సిలర్లు కొమిరిశెట్టి మమత, బేగరి వెంకటేష్,తలారి ఆంజనేయులు, ఎల్లకొండ రాహుల్ రెడ్డి,సుల్తాన్ పురం ఈశ్వరమ్మ, మచ్చ కిషోర్ రెడ్డి, బసిరెడ్డి మంజుల, గొంగోళ్ల సంధ్య,బూరిగారి నరేందర్ రెడ్డి,వార్డు కౌన్సిలర్ బేగరి పాండు,పెలిమెల లత,వడ్డే గడ్డ రాజు. అధికారులు నాయకులు పాల్గొన్నారు..




# సేవాదళ్ బలపడితేనే కాంగ్రెస్ బలం

## 'సమర్థ్' శిక్షణా శిబిరం సందర్శించిన ఎమ్మెల్యే మందుల సామేల్

హైదరాబాద్ (వాయిస్ టుడే ) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సమర్థ్" శిక్షణా శిబిరాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఎర్రవెల్లి స్వర్ణ సందర్శించారు. ఈ సందర్భంగా సేవాదళ్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి వారు ప్రసంగించారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మాట్లాడుతూ, సేవాదళ్ కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకలాంటిదని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక విభాగం కాకుండా, పార్టీ సిద్ధాంతాలు, క్రమశిక్షణ, ప్రజాసేవా దృక్పథాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్లే ప్రధాన ఫ్రంటల్ ఆర్గనైజేషన్ అని తెలిపారు. సేవాదళ్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి నిజమైన సైనికులని, దేశ సరిహద్దుల్లో భారత సైన్యం దేశాన్ని కాపాడినట్లే, దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, సామాజిక ఐక్యతను కాపాడే బాధ్యత సేవాదళ్ కార్యకర్తలదేనని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలపడాలంటే సేవాదళ్ బలపడాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా సంవత్సరం పొడవునా ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను గుర్తించి, పార్టీ మరియు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అని అన్నారు. గ్రామాల్లో పేదలు, రైతులు, కార్మికులు, యువత, మహిళలు, బలహీన వర్గాల సమస్యలను గుర్తించి, వారి హక్కుల కోసం సేవాదళ్ కార్యకర్తలు ముందుండాలని పిలుపునిచ్చారు. సేవాదళ్ కార్యకర్తలు కేవలం జెండా పట్టే కార్యకర్తలు కాదని, వారు కాంగ్రెస్ సిద్ధాంతాల రక్షకులు, ప్రజల హక్కుల పరిరక్షకులు, గ్రామ ప్రజలకు అండగా నిలిచే సేవా సైనికులని పేర్కొన్నారు. పార్టీ నాయకత్వం మరియు ప్రజల మధ్య వారధిగా సేవాదళ్ పనిచేయాలని సూచించారు. "సమర్థ్" శిక్షణా శిబిరం సేవాదళ్ శ్రేణులకు కొత్త ఉత్సాహాన్ని, క్రమశిక్షణను, సిద్ధాంత స్పష్టతను అందిస్తోందని ప్రశంసించిన ఆయన, ఈ శిక్షణ ద్వారా బూత్ స్థాయి వరకు బలమైన సంస్థాగత నిర్మాణం ఏర్పడి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ, తెలంగాణలో సేవాదళ్‌ను బూత్ స్థాయి వరకు బలపరచడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రజల మధ్య పనిచేసే, సమస్యలపై స్పందించే, క్రమశిక్షణ గల బలమైన సేవాదళ్‌ను నిర్మించేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. చదువుకున్న, నైతిక విలువలు కలిగిన, ప్రజల కోసం నిలబడే నాయకులను గుర్తించి బాధ్యతలు అప్పగిస్తున్నామని వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడంలో, ప్రజలతో ప్రత్యక్ష అనుసంధానం పెంచడంలో, యువతలో సేవా భావన పెంపొందించడంలో సేవాదళ్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, సేవాదళ్ వాలంటీర్లు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.









## ప్రవేట్ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### మే 5 న ఛలో హైదరాబాద్ మహా ధర్నా

### బిపి టి యం నాయకులు...

సికింద్రాబాద్, మే 02 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ప్రవేట్ రవాణా కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారతీయ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం ఆర్ టి సి క్రాస్ రోడ్డు లోని బి.ఎం.ఎస్ కార్యాలయంలో భారతీయ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భారతీయ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్

బిఎంఎస్ అనుబంధ జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి, టిఎస్పిటిఎంఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే శ్రీధర్ రెడ్డి, బి ఎం ఎస్ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి పెంటయ్య గౌడ్ లు ఛలో హైదరాబాద్ మహాధర్నా గోడ పత్రిక ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 5 న ధర్నా చౌక్ వద్ద చేపట్టనున్న చలో మహా ధర్నా లో రాష్ట్రవ్యాప్తంగా డ్రైవర్లు వాహనాలు స్వచ్ఛందంగా బంద్ చేసి మహాధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆటో డ్రైవర్ల పరిస్థితి దారుణంగా మారిందని, ఆత్మహత్యలు పెరుగుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. తెలంగాణలో ఆటో, ప్రైవేట్ రవాణా కార్మికుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, పోలీస్, ఆర్. టి.ఓ చలనాలు ఎక్కువ అయ్యాయని, ఓలా ర్యాపిడో వంటి యాప్ సంస్థలపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు కోరినా ప్రభుత్వం స్పందించలేదని ఆరోపించారు. అక్రమ బైక్ ల వ్యాపారం కూడా ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలకు కారణమని విమర్శించారు. ఈ సమావేశంలో బిపిటిఎం, ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాస్ ఈశ్వర్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్ మెంట్ రద్దుకు ప్రభుత్వం కుట్ర

### ఉన్నత విద్యకు బడుగు విద్యార్థులను ప్రభుత్వం దూరం చేస్తుంది

### జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్



హైదరాబాద్, మే 02: పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని 2008 సంవత్సరంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తే, 2026లో నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేయాలని కుట్ర చేస్తుందని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ విమర్శించారు. నిమ్బొలిఅడ్డలోని జాతీయ బిసి మహాసభ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలు గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వాలు విడుదల చేయకపోవడంతో కొన్ని కళాశాల యజమాన్యాలు హైకోర్టుకు వెళ్లాయని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున విద్యార్థుల పక్షాన బలమైన వాదనలు వినిపించాల్సిన ప్రభుత్వం ఫీజుల రియంబర్స్మెంట్ స్కీమును దశలవారీగా రద్దు చేసే కుట్రలో భాగంగానే కోర్టుకు వినిపించలేదని ఆరోపించారు. దీనితో విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసుకోవచ్చు అని రాష్ట్ర హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిందని, ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తామని హైకోర్టుకు నివేదించాల్సిన ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా యజమాన్యాల ఖాతాలకు కాకుండా విద్యార్థుల ఖాతాలకే ఫీజుల నిధులు చెల్లిస్తామని తేనె బూసిన కత్తిలా జీవో నెంబర్ 7 ను విడుదల చేసిందని ఆయన తెలిపారు. జీవో నెంబర్ 7 విడుదల చేయడమంటే పరోక్షంగా రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేయాలనే కుట్ర దాగి ఉందని ఆయన తెలిపారు. ఫీజుల రియంబర్స్మెంట్ పథకం 2008లో ప్రారంభించిన సందర్భంలో పేద విద్యార్థులు ఉన్నత విద్య చదవడానికి ఫీజులు చెల్లించే ఆర్థిక స్తోమత లేనందున, మొదటగా అడ్మిషన్ల సమయంలోనే ఉచితంగా సీటు కేటాయించారని, అడ్మిషన్ పొందిన తర్వాత ప్రభుత్వం ఫీజుల రియంబర్స్మెంట్ చేస్తుందని ఆరోజు ఇచ్చిన జీవో నెంబర్ 18, 52లలో పేర్కొని 18 సంవత్సరాలు అమలు చేశారని, ఇప్పుడు ఇశీదుకు విరుద్ధంగా అడ్మిషన్ల సమయంలో కాకుండా ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టంగా చెప్పకుండా విద్యార్థి ఖాతాలోనే జమ చేస్తామనడం అంటే, హైకోర్టు తీర్పుతో ప్రభుత్వం ఏకీభవిస్తున్నట్టే నని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని యధావిధిగా అమలు చేస్తామని హైకోర్టుకు తెలుపాలని, అలాగే గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజుల రిబ్బన్స్మెంట్ బకాయిలను కూడా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## నాందేడ్ల భాస్కర్‌రావుకు ఘన నివాళి

హైదరాబాద్, మే 02: మాజీ సీఎం స్వర్గీయ నాందేడ్ల భాస్కర్ రావు సంస్మరణ సభ శనివారం జూబ్లీహిల్స్ కన్వేన్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా అంబర్పేట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ నేతలు ఆర్. లక్ష్మణ్ యాదవ్, పుల్లా నారాయణస్వామి, తొలుపునూరి కృష్ణాగౌడ్, ఎస్.హరినాథ్ రెడ్డి, దిలీప్ కుమార్ నేత, దేవిరెడ్డి విజితారెడ్డి తదితరులు పాల్గొని నాందేడ్ల భాస్కర్ రావు చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాస్కర్ రావు కుమారుడు, ఏపీ రాష్ట్ర మంత్రి నాదేండ్ల మనోహర్ రావు కుటుంబ సభ్యులను వారు ఈ సందర్భంగా పరమార్శించారు.



## సింగర్ మంగ్లీ జోలికి వస్తే నాలిక కోస్తాం

### సేవాలాల్ బంజారా సంఘం అధ్యక్షుడు మోతీలాల్ నాయక్

బషీర్ బాగ్ : మే 2 ( వాయిస్ టుడే): గిరిజన బిడ్డ ఎదుగుదలను ఓర్వలేక కొన్ని యూట్యూబ్ ఛానల్స్ అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ.. ప్రముఖ గాయని మంగ్లీ ని అభాసుపాలు చేస్తున్నారని సేవాలాల్ బంజారా సంఘం అధ్యక్షుడు మోతీలాల్ నాయక్ ఆరోపించారు. కావాలనే ఆమెను వ్యక్తి గతంగా టార్గెట్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు శనివారం హైదర్ గూడ లోని న్యూస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ పనిగట్టుకుని వ్యూస్ కోసం గాయని మంగ్లీ పై ఇష్టారీతిన అసభ్యకరంగా లేనివిగా ఉన్నట్లుగా గ్లోబల్ ప్రచారం చేస్తూ ఆమెతోపాటు కుటుంబాన్ని కూడా లాగి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన బిడ్డ ఎదుగుదలను ఓర్వలేక నానా రకాలు ఇబ్బందులు పెడుతూ పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు.

ఒక ఇద్దరూ సుద్దపూసలు కావాలనే మీడియా ముందుకు వస్తూ పథకం ప్రకారం మంగ్లీ ని టార్గెట్ చేస్తున్నారని.. కేసు పోలీసు దర్యాప్తు లో ఉందని, ఒకవేళ మంగ్లీ తప్పు చేస్తే ఎక్కడి రమ్మంటే అక్కడికి వస్తానని ఆయన సవాల్ విసిరారు. మంగ్లీ జోలికొస్తే సహించేది లేదని..ఆమె కు రెండు తెలుగు రాష్ట్రాల్లో బంజారాలు అండగా ఉంటామని స్పష్టం చేశారు. మంగ్లీ ని ఎవరైనా దూషిస్తే ఇకపై ఊరుకునేది లేదని వారి నాలుక కోస్తామని ఆయన హెచ్చరించారు. మైక్రో ఫైనాన్స్ విషయంలో నిజనిజాలు నిగ్గు తేల్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర డిజీపీ చొరవ తీసుకుని సీబీసీఐడీ తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక జాతి అధ్యక్షులు , కోర్ర మోతిలాల్ నాయక్ , ఓయూ నేత రవీందర్ నాయక్ , సేవాలాల్ బంజారా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ధరావత్ గణేష్ నాయక్ , అభిషేక్ రాథోడ్ , రమావత్ మోహన్ నాయక్ , రేవంత్ నాయక్ పాల్గొన్నారు.



## కూకట్‌పల్లిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం

కూకట్‌పల్లి: మే 2(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్‌లో శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన వినోద్, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ అధికారి విజయ్ కుమారి, డిప్యూటీ కమిషనర్ హనుమంత్, కూకట్‌పల్లి ఎంఆర్ఓ స్వామి, బాలానగర్ ఎమ్మార్వో శ్రీనివాస్, మండల్ ఎగ్జిక్యూటివ్ రవీంద్ర, సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశ ప్రధాన ఉద్దేశాలు ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలు రూపొందించడం, అభివృద్ధి ప్రాధాన్యతలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడం. ఈ సందర్భంగా అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలైన రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి గృహజ్యోతి, సన్నరకం వరి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి తదితర పథకాలపై ప్రజలకు వివరించారు. భవిష్యత్‌లో అమలు చేయబోయే పథకాలపై కూడా సమగ్ర అవగాహన కల్పించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ మాట్లాడుతూ, "ప్రజలే కేంద్రంగా, పారదర్శకతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రజల భాగస్వామ్యంతో స్థానిక అభివృద్ధి అవసరాలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యం" అని తెలిపారు. అలాగే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల మధ్య నేరుగా సత్సంబంధాలు ఏర్పడేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ, ఎస్సీ, బీసీ సెల్ నాయకులు, సేవాదళ్ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు పార్టీ అభివృద్ధి దిశగా పని చేస్తా...

### సామాజిక సేవకుడు శ్రీరామ్ వెంకటేష్...

### భారతీయ జనతా పార్టీలో చేరిన శ్రీరాం వెంకటేష్...

సికింద్రాబాద్, మే 02 (వాయిస్ టుడే ప్రతినిధి): బీజేపీ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు పార్టీ అభివృద్ధి దిశగా పని చేస్తానని తార్నాక కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త శ్రీరామ్ వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం తార్నాకాకు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త శ్రీరామ్ వెంకటేష్ భారతీయ జనతా పార్టీలో చేరారు. తార్నాక స్ట్రీట్ నెంబర్ 3లోని ఆయన నివాసం నుంచి దాదాపు 200 మందితో భారీ ర్యాలీ చేపట్టారు. మూడు రంగులు జెండాలు, కాషాయ జెండాలతో ద్విచక్ర వాహన ర్యాలీగా బయలుదేరి బర్కత్పురలోని బిజేపి సిటీ కార్యాలయం వరకు చేరుకున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో శ్రీరామ్ వెంకటేష్ బిజేపిలో చేరారు. ముందుగా తార్నాకలోని తన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోడీ సమర్థవంతమైన పరిపాలనకు ఆకర్షితులమై బిజేపిలో చేరుతున్నట్లు స్పష్టం చేశారు. ఇన్ని రోజులు ఒక వ్యక్తిగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానని గుర్తు చేశారు.

వాయిస్
హైదరాబాద్
ఆదివారం 3 మే 2026

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుబాట పట్టాలి

### పోటు రంగారావు



ఖమ్మం, మే 2 ( వాయిస్ టుడే ): కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధంగా అవలంబిస్తుందని ఆ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున అశేష ప్రజానీకం పోరుబాట పట్టాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పిలుపునిచ్చారు శనివారం నాడు స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన శాఖా కార్యదర్శుల సమావేశంలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగిస్తూ దేశంలో ధరలు ఆకాశానికి ఎగబాకి సామాన్లు నడ్డి విరుస్తున్నాయని, రైతాంగం పండించిన పంటలు కొనే దిక్కు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర వాణిజ్య వినియోగ గ్యాస్ ధరలను భారీగా పెంచడాన్ని ఖండిస్తున్నట్లు ఆయన చెప్పారు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన వెంటనే గ్యాస్ తరులు పెంచడం అన్యాయమని ఆయన అన్నారు. ఇప్పటికే గ్యాస్ ఖర్చులు పెరగటంతో హోటల్ యజమానులు మరింత ఒత్తిడిలో ఉన్నారని తాజాగా ఈ ధరల పెంపుతో వారి భారాన్ని వినియోగదారిపై మోపుతారని ఫలితంగా హోటల్ ధరలు పెరుగుతాయి ఇలాంటి ప్రజా వ్యతిరేక చర్యలపై దేశవ్యాప్తంగా. ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాబోయే జూన్ రెండు నాటికి తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భూదాన భూమిలో ఇల్లు కోల్పోయిన బాదితులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు. దేశంలో పెరుగుతున్న పాసిస్ట్ ప్రమాదాన్ని పార్టీ శాఖలు ప్రజల వద్దకు తీసుకెళ్లి తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుర్రం మచ్చయ్య ఆవుల వెంకటేశ్వర్లు జి.రామయ్య సివై పుల్లయ్య ఆవుల అశోక్ బందెల వెంకయ్య శివలింగం ఏ వెంకటరెడ్డి ఝాన్సీ శిరోమణి శోభ గంటా శ్రీను లాల్మియా ఎం నాగేశ్వరరావు కే నాగేశ్వరరావు . కే శ్రీను లక్ష్మణ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు




## కేంద్ర ప్రభుత్వం అసమర్ధత వలనే వాణిజ్య గ్యాస్ ధరలు పెరుగుదల

### జె వి చలపతిరావు

ఖమ్మం, మే 2 ( వాయిస్ టుడే ): సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జె వి చలపతిరావు పాల్గొని మాట్లాడారు. సామ్రాజ్యవాదుల మధ్య పోటీలో భాగంగా అమెరికా, ఇజ్రాయిల్ కుట్రపూరితంగా ఇరాన్ పై యుద్ధాన్ని కొనసాగిస్తున్నది. చమురు స్థావరాలను ఆక్రమించేందుకే పశ్చిమ ఆసియా దేశాలపై దాడులు చేస్తున్నారు. యుద్ధాలు సంక్షోభాలను సృష్టిస్తున్నాయి. ఇరాన్ పై జరుగుతున్న యుద్ధం కారణంగా అనేక దేశాల్లో గ్యాస్, చమురు ధరలు పెరుగుతున్నాయి. యుద్ధం ప్రభావం భారతదేశంపై పడుతున్నది. భారతదేశంలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం అసమర్ధ, దళారీ విధానాల వలన మనదేశంలో వాణిజ్య గ్యాస్ ధరలు 993 రూపాయలు పెంచారు. అంతే కాకుండా పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరిగే ప్రమాదం పొంచి ఉన్నది. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ధరలు ప్రజలు ఊహించిన విధంగానే పెంచుతున్నారు. గ్యాస్ ధరలు, చమరు ధరలు పెరగటం మూలంగా అన్ని రకాల వస్తువులు, నిత్యవసర సరుకుల ధరలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతున్నారు. మనదేశంలో సంక్షోభం వచ్చే ప్రమాదం పొంచి ఉన్నది. యుద్ధాలకు వ్యతిరేకంగా మాట్లాడాల్సిన ప్రభుత్వం అమెరికాకు తొత్తుగా మారి సామ్రాజ్యోన్మాది, యుద్ధోన్మాధి ట్రంప్ కు గులాంగిరిగా, దళారీగా ప్రధాని మోడీ మారిపోయినడు. దేశంలో జరుగుతున్న పరిస్థితులు, పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. యుద్ధాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్, ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, జిల్లా నాయకులు కోలా లక్ష్మీనారాయణ, షేక్ ఖాసిం, ఎం గిరి, వై ప్రకాష్, శీలం సుదర్శన్, గొర్రెపాటి రమేష్, పి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ లతీఫ్ బాయ్..

### మాజీ ఎంపీ నామ అభినందనలు



ఖమ్మం, మే 2( వాయిస్ టుడే ) గర్భిణీ స్త్రీల టెస్ట్‌ల కోసం అలాగే డెలివరీ సమయాల్లో ఉచితంగా తన ఆటోలో తీసుకెళ్లి హాస్పిటల్‌కు చేర్చుతున్న లతీఫ్‌ను బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు “శభాష్ లతీఫ్ బాయ్” అంటూ అభినందించారు. మారుమూల గ్రామాల్లో బస్సు సౌకర్యం లేని ప్రాంతాల్లో ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమని నామ తెలిపారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిన సమయంలో కూడా ఖర్చును పట్టించుకోకుండా, తన పంక్చర్ షాప్‌ను నడుపుతూ అవసరమైన వేళల్లో సేవలు అందించడం ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. గత ఆరు సంవత్సరాలుగా నామ స్ఫూర్తితోనే ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు లతీఫ్ నామకు తెలిపారు. నామ ట్రస్ట్ ద్వారా వైరా పట్టణం, రూరల్ మండలానికి చెందిన ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందించడం, నామ తండ్రి ముత్తయ్య పేరుతో గ్రామాల్లో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, బోర్లు వేయించడం, ఆరోగ్య సేవలు వంటి సేవ కార్యక్రమాలను లతీఫ్ గుర్తు చేసుకున్నారు. అలాగే 17వ లోక్‌సభ కాలంలో నామ గారు తన నిధుల ద్వారా వైరాకు అందించిన అంబులెన్స్ అత్యవసర సమయాల్లో ఎంతో ఉపయోగపడుతోందని, కోవిడ్ సమయంలో కూడా తాను తన ఆటోతో సేవలు అందించానని వైరా మండలం పరిసర గ్రామాలైన స్టేజి పినపాక, సిరిపురం, కే.జి. సిరిపురం, పూసలపాడు, గౌండ్లపాలెం, నారపనేనిపల్లి, విప్పలమడక, లింగనపాలెం, గరికపాడు, దాచాపురం, సన్నాల లక్ష్మీపురం, ముసలిమడుగు, పుణ్యపురం, పాత పినపాక తదితర గ్రామాల నుండి వైరాకు గర్భిణీలను 24 గంటలు ఉచితంగా తన ఆటోలో తీసుకెళ్తున్నాని లతీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ, లతీఫ్ లాంటి సేవాభావం కలిగిన వ్యక్తులు పెరగాలని, భవిష్యత్తులో కూడా లతీఫ్ తన సేవలను మరింత విస్తరించి, మరెందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు

### ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ఖమ్మం, మే 02(వాయిస్ టుడే ): సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలతో ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ లో భాగంగా శనివారం సత్తుపల్లి లోని ఎమ్.ఆర్ గార్డెన్స్ నందు నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తో కలిసి పాల్గొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజలు తమ ప్రాంత సమస్యలను గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని 10 ముఖ్యాంశాలను అజెండాగా తీసుకొని 99 రోజులపాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించడం జరిగిందని, గ్రామసభలు కూడా పూర్తి చేశామన్నారు. మండల స్థాయి సమావేశాల అనంతరం నియోజకవర్గ స్థాయిలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా ప్రతి సంబంధిత శాఖాధికారి కట్టుదిట్టంగా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా పింఛన్లు, రేషన్, విద్య, ఆరోగ్యం, తాగునీరు వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులను నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ స్థాయి సిబ్బంది నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమ సభల్లో ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెంపొందించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం రాబోయే పథకాల అమలుకు ప్రణాళికలు రూపొందిచారని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజనం, ఇందిరమ్మ జీవిత బీమా, వికలాంగ విద్యార్థులకు వాహనాలు తదితర కొత్త పథకాల గురించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రేషన్ కార్డులు కోసం అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని, తొందరగానే మంజూరు చేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ పేర్కొన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే లిమట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూలి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరా మహిళా శక్తి వడ్డీరహిత రుణాలు, రేషన్‌లో సన్నబియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో వచ్చిన సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ప్రతి సోమవారం పురోగతికి అనుగుణంగా చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమీపంలోకి తీసుకువచ్చే ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తోందన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ సమావేశాల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి సమయపాలనతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగిలేటి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధుల సహకారంతో ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అయ్యి, గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందాయని,ఎన్నో సమస్యలకు పరిష్కారం లభించాయని తెలిపారు. నిజమైన పేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో పథకాలు అందుతాయని మరెన్నో పథకాలు త్వరలో పేద ప్రజలకు అందుతాయని దీమా వ్యక్తం చేశారు. ప్రజలందరికీ అన్ని శాఖ ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండాలని, ప్రజలు తెలియజేసిన సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, ప్రభుత్వానికి ఎటువంటి చెడ్డ పేరు తీసుకురావద్దని, ప్రభుత్వ అభివృద్ధిలో మీ అందరి సహకారం ఉండాలని స్థానిక ఎమ్మెల్యేగా నా పూర్తి సహాయ సహకారాలు మీ అందరికీ ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రయానాబేగం, కల్లూరు మున్సిపల్ చైర్మన్ మెహన్ నాయక్, సత్తుపల్లి, కల్లూరు మార్కెట్ కమిటి చైర్మన్లు ఆనంద్ బాబు, నీరజ, కౌన్సిలర్స్, పంచాయతీల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్లు, ఎంపీడీవో లు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కరుణాకర్ రెడ్డిని సన్మానించిన ఎమ్ పి జె

ఖమ్మం, మే 02( వాయిస్ టుడే ): సమాచార హక్కు చట్టం--2005 లీగల్ అడ్వైజర్‌గా నియమితులైన తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది కరుణాకర్ రెడ్డి కి మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్, ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేశారు. నిరాడంబరమైన వ్యక్తిత్వంతో, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ సేవలు అందిస్తున్న ఆయన =× రంగంలో విశేష అనుభవం కలిగిన న్యాయవాదిగా గుర్తింపు పొందారని నాయకులు పేర్కొన్నారు. ఆయన నియామకం ప్రజలకు మరింత న్యాయం చేకూర్చే దిశగా ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామానికి చెందిన కరుణాకర్ రెడ్డి కి ఈ పదవి దక్కడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో RTI రంగంలో విశేష సేవలు అందిస్తున్న ఆయనను ఘనంగా సత్కరించగా, ఈ కార్యక్రమంలో ఆర్ టిఐ కమిషనర్ దేశాల భూపాల్, మాజీ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ వేంకటేశ్వర్లు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఇదే సందర్భంగా ఖమ్మం జిల్లా మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ అధ్యక్షులు షేక్ ఖాసిం అధ్యక్షతన జరిగిన సమావేశంలో కరుణాకర్ రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## హనుమాన్ జంక్షన్ లో ఘనంగా ముగిసిన బేతేలు ప్రార్థనా మందిరం 3వ విరామ బైబిల్ పాఠశాల తరగతులు



కృష్ణా జిల్లా-గన్నవరం(వాయిస్ టుడే): హనుమాన్ జంక్షన్ లో ఘనంగా ముగిసిన 3 వ విరామ బైబిల్ పాఠశాల తరగతులు స్థానిక గుడివాడ రోడ్ లో రంగాబొమ్మ వీధి చివర ఇందిరా నగర్ లో ఉన్న బేతేలు ప్రార్థనా మందిరంలో (హెబ్రోన్ ఫెలోషిప్ భక్తసింగ్ సహవాసం) నందు ఈ బైబిల్ తరగతులు నిర్వహించారు. బైబిల్ లోనీ వాక్యాలు, పాటలు ద్వారా చిన్ననాటి నుండి దైవ భక్తి, తల్లిదండ్రుల యందు విధేయత, పెద్దలయందు గౌరవం, కలిగి సత్ప్రవర్తన తో బ్రతకాలని ఈ విరామ బైబిల్ పాఠశాల తరగతులు ద్వారా పిల్లలకు నేర్పించారు. సంఘ సేవకుడు ప్రసన్న కుమార్ , సంఘ పెద్దలు, ప్రకాష్, సత్యనారాణ, జోసెఫ్, సాంబయ్య, నతనియల్, కరుణాకర్ సంఘ విశ్వాసుల ఆధ్వర్యంలో ఈ విరామ బైబిల్ పాఠశాల తరగతులు నిర్వహించారు. చివరి రోజు సుమారు 500 మంది చిన్నారులతో నాలుగు రోడ్ల లో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు.

# బీపీఎల్ కుటుంబానికే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గృహం మంజూరు

### హౌసింగ్ పీడీ శ్రీనివాస్

### సమగ్ర విచారణలో ఆరోపణలు నిరాధారం

### అసత్య ప్రచారాలను నమ్మవద్దు

### పాలేరులో మంజూరైన ఇందిరమ్మ ఇంటిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ

ఖమ్మం, మే 02 (వాయిస్ టుడే): బీపీఎల్ కుటుంబానికే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గృహం మంజూరు చేసినట్లు, అసత్య ప్రచారాలను నమ్మవద్దనీ హౌసింగ్ పీడీ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలేరు గ్రామ పంచాయతీ పరిధిలో ఏప్రిల్ 29న నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారు నీలమ్మ మాట్లాడిన అంశంపై వివిధ మాధ్యమాలలో వస్తున్న ప్రచారాలపై లబ్ధిదారుని అర్హతపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు సమగ్ర విచారణ నిర్వహించారనీ, ఈ మేరకు కూసుమంచి మండల అభివృద్ధి అధికారి టి. జశ్వంత్ కుమార్ పంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ ఏఈలతో కలిసి సంబంధిత లబ్ధిదారు పిల్లి నీలమ్మ ఇంటిని ప్రత్యక్షంగా సందర్శించి అర్హతలను పరిశీలించి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించినట్లు తెలిపారు.

విచారణలో లబ్ధిదారు కుటుంబం బీపీఎల్ వర్గానికి చెందినదిగా నిర్ధారించబడింది అని, వారి కుటుంబానికి ప్రస్తుతం ఎటువంటి భూమి యాజమాన్యం లేదని తేలిందన్నారు. ఫీల్డ్ విజిట్ సమయంలో గమనించిన నివాస గృహం గతంలో పాడు బడిన స్థితిలో ఉన్నట్లు గుర్తించారు. ఇందిరమ్మ కమిటీతో పాటు సంబంధిత అధికారుల సిఫార్సుల మేరకు గృహం మంజూరు చేపట్టినట్లు, కుటుంబ నేపథ్యం పరిశీలించగా, పిల్లి మల్లయ్య వృత్తిరీత్యా మత్స్యకారుడు కాగా, నీలమ్మ దినసరి కూలి కార్మికురాలిగా జీవనం సాగిస్తున్నారని తెలిసింది. గతంలో జీవనోపాధి అవసరాల కోసం కొంత భూమిని విక్రయించినట్లు, అలాగే ఒక సంతానాన్ని విదేశాలకు పంపేందుకు కొంత మొత్తం రుణం తీసుకున్నట్లు విచారణలో వెల్లడైందనీ, కుటుంబంలోని కుమార్తె ఇంజినీరింగ్ (EEE) పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగంలో లేరనీ తెలిపారు. పై అంశాలన్నింటిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం, గృహ మంజూరు పూర్తిగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే జరిగిందని, అర్హత లేని వారికి ఇళ్లు మంజూరు చేశారనే ఆరోపణలు అసత్యమని హౌసింగ్ పీడీ స్పష్టం చేశారు. ఇంకా, కుటుంబంలోని కుమారుడు ఉన్నత విద్య కోసం లండన్‌కు వెళ్లిన సందర్భంలో, మొత్తం 16,560 పౌండ్ల ట్యూషన్ ఫీజులో 16,000 పౌండ్లు యూనివర్సిటీ ఆఫ్ సాల్ఫోర్డ్ మాంచెస్టర్ నుండి గ్లోబల్ గోల్డ్ ఎక్సెలెన్స్ స్కాలర్‌షిప్ రూపంలో లభించినట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఇది విద్యార్థి ప్రతిభను ప్రతిబింబించే అంశమని హౌసింగ్ పీడీ పేర్కొన్నారు. విచారణ సందర్భంగా శ్రీమతి పిల్లి నీలమ్మ మాట్లాడుతూ తాను మొదటిసారి వేదికపై మాట్లాడడంతో పొరపాటు పడ్డానని తెలిపారు. తమ కుమారుడు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన తర్వాతే లండన్‌కు వెళ్లారని, కుమారుడిని విదేశాలకు పంపేందుకు రుణం, తమ అత్త మామలకు సంబంధించిన సుమారు 1.25 గుంటల భూమిని అమ్మి బంధువులు డబ్బులు సమకూర్చారని వివరించారు.




తమ కుమార్తె ఇంజినీరింగ్ (EEE) పూర్తి చేసి ప్రైవేట్ రంగంలో పని చేస్తోందని, ప్రభుత్వ ఉద్యోగంలో లేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం ఎన్నో కష్టాలు అనుభవించిందని, కొన్నిసార్లు ఆహారం కూడా లేక ఇబ్బందులు పడ్డామని, భర్త మత్స్యకారుడిగా పనిచేస్తుండగా తాను కూలి పనులు చేసి పిల్లలను చదివించా మని, ఎవరినీ మోసం చేయలేదని, దయచేసి తమపై తప్పుడు ప్రచారం చేయవద్దని ఆమె కోరారు. ఈ విషయంపై అసత్య ప్రచారాలను నమ్మవద్దని హౌసింగ్ పీడీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.

RNI No: TGTEL/25/A2649 VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం.. తెలుగు దినపత్రిక



# ఉపాధి హామీని నిర్వీర్యం చేసే మోడీ కుట్రను తిప్పి కొట్టాలి

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రేమిడాల పరుశుములు



వేములపల్లి మే 2 (వాయిస్ టుడే )బీ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలనీ లితెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రెమిడాల పరశురాములులి కేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శని వారం వేములపల్లి మండలంలోని మొలక పట్నం గ్రామములో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ బిజెపి కూటమి ప్రభుత్వం పేదల కష్టజీవుల వ్యతిరేక విధానాలు అవలంబిస్తుంది 2005లో వ్యవసాయ కూలీలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టం రద్దుచేసి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం వి బి జి రామ్ జి అనే కొత్తబిల్లు తీసుకొచ్చి ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేస్తున్నది మహాత్మా గాంధీ పేరు తొలగించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా 40% నిధులు ఇవ్వాలని డిమాండ్ పెట్టడం వల్ల భవిష్యత్తులో ఈ ఉపాధి పని కనుమరుగయ్యే విధానం కనబడుతుంది ఇది పెద్ద కుట్రని తెలిపారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలు మొత్తం పట్టణాలలో కలిపి పట్టణాల అనే పేరుతో ఉపాధి హామీ పని రద్దు చేయడం కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యని వెంటనే ఈ విధానం రద్దుచేసి కార్పొరేషన్ పట్టణాలలో మున్సిపాలిటీ పట్టణాలలో ఉపాధి హామీ పనులు కొనసాగించాలని కేంద్రంలో పరిపాలన కొనసాగిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న తప్పుడు విధానాల ఫలితంగా దేశం తీవ్ర ఆర్థిక సంక్షోవాలోకి వెళుతున్నదని ప్రైవేటీకరణ తో ఆదాయం వచ్చే ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కారు చౌకగా కార్పోరేట్ శక్తులకు ఆదాని అంబానీలకు అమ్మే వేస్తున్నాడని దీని ఫలితంగా మరింత నిరుద్యోగం పెరిగిపోతుందని పారిశ్రామిక రంగం కుంటుపడుతుందని అన్నారు మరోవైపు గ్రామీణ ప్రాంతంలో కీలకంగా ఉన్న వ్యవసాయ రంగం బిజెపి ప్రభుత్వం కారణంగా దెబ్బతింటుందని కార్పొరేట్ శక్తులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే విధంగా చట్టాలను చేస్తున్నారని వ్యవసాయ రంగానికి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ వస్తున్నారనీ విమర్శించారు

దేశంలో 35కోట్ల మంది ఉన్న వ్యవసాయ కూలీలకు జీవనాధారమైన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టమును నిర్వీర్యం చేస్తూ సంవత్సరం సంవత్సరం నిధులు తగ్గించుకుంటూ కేంద్ర ప్రభుత్వం వస్తున్నది దీని ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో కూలి పనులు దొరకగా తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వ్యవసాయ కూలీలు రైతులు నెట్టబడుతున్నారనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రెమిడాల బిక్షం. సరోజన ఈట దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## వలిమా వేడుకలో పాల్గొన్న ఝరాసంగం కాంగ్రెస్ మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్

ఝరాసంగం, మే 02 (వాయిస్ టుడే): జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రాత్రి నిర్వహించిన వలిమా వేడుకలో ఝరాసంగం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ పాల్గొన్నారు. ఝరాసంగం గ్రామానికి చెందిన సయ్యద్ నబీ కుమారుని వివాహ విందు (వలిమా) సందర్భంగా ఆయన హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు పాటిల్.ఉదయ్ శంకర్ పాటిల్, వార్డ్ మెంబర్ ఎం.డి. ఇస్మాయిల్, సిహెచ్ దత్తు. ఎండి అమీర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు అభిమానులు పాల్గొన్నారు.



## కో ఆప్షన్ ఎన్నిక వాయిదా

**పారదర్శకతతో ఎన్నిక నిర్వహణ – మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్**

జమ్మికుంట మే 2 (వాయిస్ టుడే); జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో శనివారం నిర్వహించవలసిన కోఆప్షన్ ఎన్నికను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నుండి కో ఆప్షన్ పోటీకి వచ్చిన అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల ప్రజాసేవ పట్ల నిబద్ధత కలిగి ఉండడంతో పాటు వారి అనుభవాన్ని పరిగణలోనికి తీసుకొని సామాజిక సమతుల్యత పాటించవలసిన అవసరం ఉందన్నారు. అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించే విధంగా విధంగా ఉండాలని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి 19 మంది అభ్యర్థులు ఉండడం వల్ల ఎన్నిక ప్రక్రియలో కీలకమైన ఎ పిక్ ధ్రువీకరణను సక్రమంగా పారదర్శకంగా నిర్వహించడం కోసం సమయం తీసుకోవాల్సి వచ్చింది అన్నారు. ఎన్నిక ప్రక్రియలో ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తోపాటు సీనియర్ నాయకులతో చర్చించి వారి సలహాలు సూచనలు తీసుకొని తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. స్థానికంగా పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు పాలకవర్గం మీద ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రధాన లక్ష్యన్నారు. పూర్తిస్థాయిలో పరిశీలన చేసి కో ఆప్షన్ ఎన్నికను పారదర్శకతతో నిర్వహిస్తామని చైర్మన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు...

**జహిరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. పి నరసింహారెడ్డి**

## దళిత రత్న అవార్డు అందుకున్న భీమయ్యకు ఘన సన్మానం



వాయిస్ టుడే ఝరాసంగం. మే 02 జహీరాబాద్ నియోజకవర్గంలోని రామ్‌నగర్‌కు చెందిన టీపీసీసీ మాజీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ భీమయ్య.ఇటీవల లభించిన దళిత రత్న అవార్డు సందర్భంగా మిత్ర బృందం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నరసింహ రెడ్డి, 22వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ జమీలుద్దీన్, మాజీ వైస్ ఎంపీపీ వి. రాములు, సిడిసి డైరెక్టర్ మల్లారెడ్డి, నాయకులు కే. సుభాష్ రెడ్డి, కాసింపూర్ మాజీ సర్పంచ్ రాజు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భీమయ్యకు దళిత రత్న అవార్డు లభించడం పార్టీకి, స్థానిక నాయకత్వానికి గర్వకారణమని పాల్గొన్న నాయకులు అభినందించారు.



## కాకతీయ కళల జాతర పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 02: ఈ నెల మే 15నుండి 17వరకు ఖిలవరంగల్ లో జరగనున్న కాకతీయ కళల జాతర పోస్టర్ ను మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యాశారదా, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లాలీగల్ సెల్ చైర్మన్ న్యాయవాది శామంతుల శ్రీనివాస్ తో కలిసి శనివారం శివనగర్ లోని సాయి కన్వెన్షన్ లో ఆవిష్కరించారు.ఈ సందర్బంగా నిర్వాహకులు మంత్రి కొండా సురేఖను ఈ కార్యక్రమనికి మంత్రి కొండ సురేఖ ను ముఖ్య అతిధి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, కళల కు కళాకారులకు పుట్టిల్లు ఓరుగల్లు అని అట్టి చరిత్ర ను మనం స్మరించుకోవడం, మన ధర్మమని ఆమె అన్నారు. కార్యక్రమం లో మహిళ కాంగ్రెస్ నాయకులు రావుల విజయరాంచందర్,రాధికా కొర్రపాటి, పట్టూరి సుధాకర్, శ్యామ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత మహాసభల పోస్టర్స్ విడుదల



తొర్రూరు, మే 2 వాయిస్ టుడే : ఈనెల 11, 12,13 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో జరిగే రైతు సంఘం అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం తొర్రూరు డివిజన్ కార్యదర్శి జక్కుల యాకయ్య అన్నారు. అఖిలభారత ఐక్య రైతు సంఘం అఖిలభారత మహాసభల పోస్టర్స్ తొర్రూరు వ్యవసాయ మార్కెట్లో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జక్కుల యాకయ్య మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు ప్రజల కడుపు నింపుతూ తను కష్టాల కొలిమిలో కాలుతున్నాడని అన్నారు. భూమిలో విత్తనం నాటిన నుండి పంట తోలుకొని మార్కెట్లో అమ్మే వరకు అడుగడుగునా దగాకు, దోపిడీకి గురవుతున్న ఏకైక వ్యవస్థ రైతుదేనని అన్నారు. పుండు మీద కారం చల్లిన చందంగా అతివృష్టి అనావృష్టిలతోపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలు రైతులకు ఉరితాలుగా మారుతున్నాయని అన్నారు . విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు కల్తీ, కూలీల కొరత, మార్కెట్లో దళారీల బెడద ఒకటేమిటి అన్ని రైతుకి ప్రతిబంధకాలేనని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలోనే భారత వ్యవసాయ రంగం, రైతాంగం పట్ల కార్పొరేట్ శక్తుల కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. మోడీ ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని ఇచ్చిన హామీ విస్మరించి పంట గిట్టుబాటు ధర చట్టం చేయటం లేదన్నారు. ఎరువులకు విత్తనాలకు పురుగుమందులకున్న సబ్సిడీని పూర్తిగా రద్దుచేసి కంపెనీలకు స్వేచ్ఛనిస్తున్నారని విమర్శించారు. బ్యాంకులు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం అప్పులు ఇవ్వక ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద రైతులు మోసపోతున్నారని అన్నారు. ఇంకా కౌలు రైతులు సమస్యలు చెప్పనలివి కాకుండా ఉన్నాయని అన్నారు. ఇంకా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఇల్లందులో జరిగే అఖిల భారత ప్రథమ మహాసభలలో వివరంగా చర్చించనున్నామని అన్నారు. రైతు పక్షపాతి వద్దే శోభనాదీశ్వరరావు, ప్రదీప్ సింగ్ ఠాకూర్,ఇల్లందు ఎమ్మెల్యే మాజీ గుమ్మడి నరసయ్య, పోటు రంగారావు తదితరులు హాజరుకానున్నారని అన్నారు. మొదటిరోజు బహిరంగ సభ ప్రదర్శన సుమారు 25 వేల మందితో జరగనుందని రెండవ రోజు ఎంపిక చేసిన ప్రతినిధులు 16 రాష్ట్రాల నుండి హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు గజ్జి యాకయ్య, డివిజన్ కోశాధికారి దొడ్డ కేశవులు, శ్రీను, యాకయ్య, వెంకన్న ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో బొంతల రమ్యశ్రీ సత్తా



వాయిస్ టుడే న్యూస్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో మే 2: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం చిన్నకొడప్గల్ గ్రామానికి చెందిన బొంతల రమ్యశ్రీ పదో తరగతి ఫలితాల్లో 571 మార్కులు సాధించి మండలంలో తృతీయ స్థానంలో నిలిచి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్ చిన్నకొడప్గల్‌లో చదువుతున్న ఆమె ప్రతిభకు గుర్తింపుగా ఈ ఫలితం నిలిచిందని గ్రామస్తులు తెలిపారు. రమ్యశ్రీ విజయంతో పాఠశాలకూ గ్రామానికీ మంచి పేరు వచ్చిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, స్థానికులు రమ్యశ్రీని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తల్లి తండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రమాదశరత్తుగా బావిలో పడి మహిళా మృతి



వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా మే.2: (జడ్చర్ల) నవాబుపేట్ మండలంలోని తీగలపల్లి గ్రామానికి చెందిన వల్లూరి హన్మమ్మ (44) శుక్రవారం సాయంత్రం తన వ్యవసాయ పొలానికి వెళ్తున్నానని ఇంటి నుంచి వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. రాత్రంతా కుటుంబ సభ్యులు ఆమె కోసం ఆందోళనతో వెతికినా ఆమె ఆచూకి లభించకపోవడంతో శనివారం ఉదయం ఇల్లరికపు అల్లుడు శ్రీనివాసులు పొలానికి వెళ్లి వెతుకుతుండగా పొలంలోని బావి నీటిలో హన్మమ్మ మృతదేహం కనిపించింది. బావిలోకి నీరు త్రాగడానికి వెళ్లిన ఆమె ప్రమాదవశాత్తు బావిలో కాలుజారి పడిపోయి ప్రాణాలు కోల్పోయిందని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. కూతురు లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## సనాతన ధర్మాన్ని కాపాడాలి

**ఓంకారేశ్వర ఆశ్రమ పీఠాధిపతి దేవదాసు స్వామికి**



వాయిస్ టుడే నర్సాపూర్: నియోజకవర్గంలోని హత్నూర లో ధర్మాన్నిహిందూబంధువులందరూ కాపాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఓంకారేశ్వర ఆశ్రమ పీఠాధిపతి దేవదాసు స్వామీజీ అన్నారు. శనివారం రాత్రి మండల కేంద్రమైన హత్నూర రామాలయంలో హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమంలో స్వామీజీ పాల్గొని మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఆనంద సంవత్సరాలుగా దేశంలో కృషి చేస్తుందన్నారు. ముందు ధర్మం కోసం ప్రతి ఒక్కరు పట్టుబడి ఉండి దేశం ప్రతిష్ట కోసం యువత నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు. దేవుళ్లను నమ్ముకుని హిందూ పూజలు చేస్తూ సనాతన ధర్మాన్ని కాపాడుకుంటే ఇతర మతాలు మన మతంపై దాడి చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇతర మతాల దేవుళ్ళను బంధువులు ఎందుకు పూజించాలి అంటూ ప్రశ్నించారు. మన దీవులు లేఖన ఇతర మతాల్లోకి పోతున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ వక్త లు పెంటా రెడ్డి, రాజకుమారి, తోపాటు పలు గ్రామాల సర్పంచ్లు హిందూ బంధువులు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఉన్నారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



## మాట తప్పని ‘అమ్మ’గా సర్పంచ్ సలీమా ఖాసీం..

**వరుసగా రెండో పెళ్లి కానుక అందజేత**

**హామీని నిలబెట్టుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్న న్యూ లక్ష్మీపురం సర్పంచ్**

ముదిగొండ మండలం మే 2 వాయిస్ టుడే : మాట ఇస్తే తప్పకూడదు.. అది రాజకీయాల్లో అయినా, వ్యక్తిగత జీవితంలో అయినా అని నిరూపిస్తున్నారు న్యూ లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ సలీమా ఖాసీం. ఎన్నికల సమయంలో గ్రామంలోని ప్రతి ఆడబిడ్డ వివాహానికి తన వంతుగా సాయం అందిస్తానని ప్రకటించిన ఆమె, ఆ మాటను క్షేత్రస్థాయిలో వరుసగా అమలు చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.తొలి అడుగు మార్చిలో.. మలి అడుగు మేలో: సర్పంచ్ సలీమా ఖాసీం తన హామీని కేవలం మాటలకే పరిమితం చేయకుండా, చేతల్లో చూపిస్తున్నారు. గత మార్చి నెలలో గ్రామానికి చెందిన కొట్టే శ్రీవాణి వివాహం సందర్భంగా మొదటిసారి పెళ్లి కానుకను అందజేసి తన సేవా యజ్ఞాన్ని ప్రారంభించారు. తాజాగా, మే నెలలో గ్రామానికి చెందిన పెరుమాళ్ళ దీప్తి వివాహం సందర్భంగా రెండోసారి 50 కేజీల బియ్యం మరియు విలువైన చీరను స్వయంగా అందజేశారు. నిలకడైన సేవ.. నిరుపమాన నిబద్ధత: కేవలం ఒకసారి ఇచ్చి చేతులు దులుపుకోవడం కాకుండా, గ్రామంలో వివాహం జరిగే ప్రతి ఇంటికీ వెళ్లి అండగా నిలబడాలనే సర్పంచ్ దంపతుల నిర్ణయం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. “మార్చిలో శ్రీవాణికి, ఇప్పుడు దీప్తికి నా వంతు సాయం అందించడం తృప్తినిచ్చింది. రాజకీయాలు ఎన్ని ఉన్నా, మానవత్వంతో పేద కుటుంబాలకు అండగా ఉండటమే నా మొదటి ప్రాధాన్యత” అని అన్నారు.ఒక ఆడబిడ్డ పెళ్లి అంటే ఆ కుటుంబానికి ఎంతో భారం ఉంటుంది. అలాంటి సమయంలో సర్పంచ్ స్వయంగా వచ్చి సాయం అందించడం ఆ కుటుంబానికి కొండంత అండగా నిలుస్తోంది. ఇచ్చిన మాటను వరుసగా రెండోసారి కూడా నిలబెట్టుకున్న సర్పంచ్ సలీమా ఖాసీంపై న్యూ లక్ష్మీపురం గ్రామస్తులు మరియు వధువు కుటుంబ సభ్యులు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఇలాంటి సర్పంచ్ మా ఊరికి ఉండటం గర్వకారణమని వారు పేర్కొంటున్నారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
ఆదివారం 3 మే 2026



## నిరుపేద బాధిత కుటుంబానికి చేయూతనందించాలి

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మహబూబ్ రెడ్డి**

తొర్రూర్ మే 2: నిరుపేద బాధిత కుటుంబానికి ప్రతి ఒక్కరు ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మడిపల్లి మాజీ ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు మండలంలోని అమ్మాపురం గ్రామంలో కుటుంబ కలహాల కారణంగా ఇటీవల మృతి చెందిన కిన్నెర గుంశావళి (30) తన ఇద్దరు కుమారులైన కిన్నెర విలాస్ ( 5), కిన్నెర వికేష్ ( 3) చిన్నారులను ఉరివేసి అనంతరం తాను ఆత్మహత్య చేసుకోవడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల పిలుపుమేరకు శనివారం బాధిత కుటుంబాన్ని సందర్శించి, పరామర్శించి మృతుల కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం, రూ.5 వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా మహబూబ్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల సహకారంతో మండలంలోని నిరుపేద బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. పేద కుటుంబాలకు ప్రతి ఒక్కరూ చేతనందించాలని కోరారు. అమ్మాపురం గ్రామానికి చెందిన గుంషావలి మద్యానికి బానిసై తరచూ భార్యతో గొడవ పడుతూ కన్నబిడ్డలని కడతేర్చి తాను చనిపోవడం దిగ్భ్రాంతికి గురి చేసిందని, కొందరు చిన్న వయసులోనే ఇలాంటి మత్తు మద్యపానం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు అలవాటై తొందరపాటు నిర్ణయాలు తీసుకుని కుటుంబాలను ఆగం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ హృదయ విదారక ఘటన వలన రోడ్డున పడిన గుంశావళి భార్య మరియు అతని కూతురును చూసి బాగోద్వేగానికి లోనై కన్నీరు పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చెవిటి సధాకర్,శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి,అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, కర్కాల సర్పంచ్ ఎర్ర వెంకటరెడ్డి,మడిపల్లి గ్రామ అధ్యక్షుడు వెన్నెం సోమిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముద్దం మహబూబ్ రెడ్డి, ముద్దం విక్రం రెడ్డి,మాచర్ల అరవింద్, రామ్మూర్తి , గూడెల్లి సోనసయ్య,బి. వెంకన్న యాదవ్, వల్లపు రాఘవులు, మహంకాల సంపత్, కృష్ణ యాదవ్, సిరిపాటి శివాజీ, తూర్పాటి శీను, గంధం శ్రీరాములు,భద్రయ్య, కళ్యాణి శ్రీనివాస్, సిరిపాటి వెంకన్న సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారు

**వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్**

**ఇల్లంద వ్యవసాయ మార్కెట్ యార్డు పరిశీలన**

**ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కొనుగోళ్లపై శ్రద్ధ చూపడం లేదని ఆరోపణ**

**ప్రభుత్వం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రహదారిపై ధర్నా**

**మే 6న వరంగల్‌లో రైతు సదస్సు విజయవంతం చేయాలి**

హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: తీవ్రమైన ఎండలు,ఆలస్య కొనుగోళ్ల కారణంగా రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ యార్డులో మక్కలు,వరి కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ శుక్రవారం మార్కెట్‌ను సందర్శించారు. రైతులతో మాట్లాడి కొనుగోళ్ల పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. మార్కెట్‌లో అగిపోయిన కాంటాలు,నిల్వ ఉన్న ధాన్య కుప్పలను పరిశీలించిన అరూరి రమేష్ అధికారులతో చర్చించి కొనుగోళ్లలో జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మక్కజొన్న కొనుగోలు కేంద్రాలను పెంచాలని డిమాండ్ చేస్తూ రైతులతో కలిసి వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారిపై మార్కెట్ ముందు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని,రైతులకు అన్యాయం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్కెట్,గోదాములు, రవాణా వ్యవస్థల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మార్కెట్‌లో సుమారు 70 వేల మొక్కజొన్న బస్తాలు నిల్వ ఉండగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు కొనుగోళ్లపై శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. రైతులను రాజకీయంగా విభజించి కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించిన అరూరి రమేష్, రైతుల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. రైతు సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడానికి మే 6న వరంగల్‌లో రైతు సదస్సు నిర్వహించనున్నామని,రైతులు సభను విజయవంతం చేయాలని అరూరి రమేష్ పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మక్కల కొనుగోళ్లు సమర్థంగా నిర్వహించామని గుర్తు చేశారు.



## ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక చొప్పదండి నియోజకవర్గ స్థాయి సమీక్ష

గంగాధర,మే 02(వాయిస్ టుడే): ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలు,బోధన విధానాలు మరియు పాఠశాల వాతావరణాన్ని చూపించే వీడియోను ఎమ్మెల్యే సత్యం ప్రారంభించారు.ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం మరియు బడిబాట కార్యక్రమంలో నమోదు పెంచడం దీని ముఖ్య ఉద్దేశ్యం.ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ఒద్యారం 7వ తరగతి విద్యార్థులు ఒక పాటను కూడా ప్రదర్శించారు. ఎంఈఓ ఎనుగు ప్రభాకర్ రావు విద్యాశాఖ నివేదికను సమర్పించారు.

# ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోంది**

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**పరకాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం**

**పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, అధికారులు, ప్రజాప్రతినిధులు**



హనుమకొండ జిల్లా,వాయిస్ టూడే: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి అందే విధంగా అధికారులు కృషి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా పరకాల పరిధిలోని మహాదేవ ఫంక్షన్ హాలులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పరకాల నియోజకవర్గస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, పలువురు జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలు గురించిన వివరాలను వివరించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, తదితరులు పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను,ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి,సంక్షేమానికి కృషి చేస్తున్న తీరును మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు వివరించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో విద్యార్థులకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్ ను తీసుకువస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు, సంక్షేమ పథకాలను అందిస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని..తద్వారా నిరుపేదల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు కళ్లారా చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూనే విద్యా వైద్యానికి అత్యంత ప్రాముఖ్యతను ఇస్తుందన్నారు. సిఎస్ఆర్ ఫండ్స్ తో అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఏవైనా సాంకేతికంగా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు తెలియజేయాలని అధికారులకు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని,మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు నైపుణ్య శిక్షణతో పాటు స్వయం ఉపాధి సాధించే విధంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా మహిళలతో ఏర్పాటు చేస్తున్న డెయిరీ కోసం ఎమ్మెల్యే పట్టుదలతో పని చేస్తున్నారని ఎంపీ కడియం కావ్య అన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్‌ను త్వరితగతిన ప్రారంభించేందుకు కేంద్రంతో సంప్రదింపులు జరిపినట్లు పేర్కొన్నారు. నిధుల కేటాయింపుపై ఆరా తీసినట్లు తెలిపారు. తొలి విడతలో రూ.30 కోట్లు విడుదలయ్యాయని,మరో 300 కోట్లు విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. ఎన్‌పీడీసీఎల్ అధికారులు సిఎస్ఆర్ నిధులను విద్య,వైద్యం,మహిళా సంక్షేమ రంగాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు పెరగాల్సిన అవసరం ఉందని,దీనిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు 'గుడ్ టచ్-బ్యాడ్ టచ్'పై పిల్లలకు అవగాహన కల్పించాలని.. మానసిక ఎదుగుదలను దృష్టిలో పెట్టుకొని శిక్షణ ఇవ్వాలని చెప్పారు. హెల్త్ సబ్ సెంటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని,భూముల సమస్యలను చూపిస్తూ పనులు వాయిదా వేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గురించి ప్రతి కుటుంబానికి తెలియజేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ ఛైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజిరెడ్డి,గూడెప్పాడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ,జడ్పీ సీఈవో శేషాద్రి,డీఆర్డీవో మేన శ్రీను,ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు,పరకాల ఏసీపీ సతీష్ బాబు,డీపీవో లక్ష్మీ రమాకాంత్,డీడబ్ల్యుఓ విశ్వజ,గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్,పరకాల నియోజకవర్గ పరిధిలోని మండలాల తహసిల్దార్లు,ఎంపీడీవోలు,సర్పంచులు,కౌన్సిలర్లు,వార్డు సభ్యులు,మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ కు సమీపంలోని వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టును వెంటనే రద్దు చేయాలి

**వేస్ట్ టు ఎనర్జీ వ్యతిరేక ఐక్య పోరాట అఖిలపక్ష కమిటీ డిమాండ్**

హుజురాబాద్ మే 2 (వాయిస్ టుడే): హుజురాబాద్ పట్టణానికి సిర్సపల్లి గ్రామ శివారుకు మధ్యలో ప్రతిపాదించిన వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టు రద్దు కొరకు వేస్ట్ టు ఎనర్జీ వ్యతిరేక ఐక్య పోరాట అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో గత నెల రోజులకు పైగా కొనసాగుతున్న నిరసన దీక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు పద్మశాలి సంఘం హుజురాబాద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చందుపట్ల జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోరాట కమిటీ సభ్యులు మాట్లాడుతూ వేస్ట్ టు ఎనర్జీ డంపింగ్ ప్రాజెక్ట్ నిర్మాణం వలన చెత్త నుండి వెలువడు రసాయనాలు భూమిలో ఇంకిపోవడం మూలంగా హుజురాబాద్ పరిసర ప్రాంతాల భూమిలోని నీరు కలుషితమై ఎలాంటి పంటలు పండక పోవడమే కాకుండా కలుషిత నీరు త్రాగడం వలన ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురి అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా వేస్ట్ టు ఎనర్జీలో భాగంగా ఎనర్జీని ఉత్పత్తి చేయుటకు చెత్త పదార్థములను కాల్చడం వలన వచ్చేటువంటి డయాక్సిన్ వంటి విషవాయులు గాలిని కలుషితం చేయడం జరుగుతుందని, ఫలితంగా ఇక్కడి ప్రజలు లంగ్స్ క్యాన్సర్ తో పాటు మలేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాలకు లోను అవ్వడమే కాకుండా, దగ్గు జలుబు వంటి దీర్ఘకాలిక వ్యాధులతో తీవ్ర అనారోగ్యానికి గురి కావలసి వస్తుందని తమ ఆందోళన వ్యక్తం చేసినారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు ఏ మాత్రము ఏమర పాటు లేకుండా తొందరగా మేల్కొని ఐకమత్యంతో ముందుకు కదిలి ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఈ వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టును రద్దు చేయించి ప్రజల ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత వారిపై ఉందని డిమాండ్ చేసినారు. కార్యక్రమంలో వేముల యాదగిరి, విడపు రాజు, చిలుకమారి శ్రీనివాస్, సబ్బని రాజేందర్, మంచి కట్ల మురళి, ఎం రమేష్, ఈ చంద్రశేఖర్, ఎస్ సత్యనారాయణ, ఎమ్ బిక్షపతి మరియు తదితరులతో పాటు చేనేత కార్మికులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాల దుర్వినియోగపై అవగాహన సదస్సు

తిమ్మాపూర్,మే02(వాయిస్ టుడే): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న బాలల భద్రత, రక్షణ మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగం నివారణ వారోత్సవం సందర్భంగా, మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు పోలీస్ ఈగల్ టీం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ చైతన్య కాలేజీలో మాదకద్రవ్యాలదుర్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఈగల్ టీం డీఎస్పీ ఉపేందర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ ధనలక్ష్మి, ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్,అతిథులుగా పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డీసీపీవో పర్వీన్,1098 జిల్లా కోఆర్డినేటర్ ఎ. సంపత్ యాదవ్,ఈగల్ టీం సి.ఐ రఫీ,కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్,తిమ్మాపూర్ ఎక్సైజ్ సి.ఐ బాబా,ఎస్ఐ శ్రీకాంత్, ఎల్ఎమ్‌డీ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ ఎం.డి అన్వర్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ సమావేశం



కరీంనగర్,మే 02(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ"లో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రగతి నివేదికపై పలు శాఖల అధికారులు ప్రస్తావించారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్,సుడా చైర్మన్ నరేంధర్ రెడ్డి,డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు,కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తమ చేతుల మీదుగా రైతు భీమా,కళ్యాణలక్ష్మీ చెక్కులతో పాటు నగరపాలక సంస్థ మెప్మా పరిదిలోని 38 స్వయం సహాయక మహిళా సంఘాలకు 5.46 కోట్ల రూపాయల భ్యాంకు రుణాల చెక్కును అందజేశారు.ఇందులో మెప్మా వారహీ ట్రాన్స్ జెండర్ గ్రూప్ కు పాస్ బుక్ అందజేశారు.ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజు కార్యచరణ చాలా బృహత్తర కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో పట్టణాలు,గ్రామాల అభివృద్ధికి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేస్తే,పూర్తి స్థాయిలో విజయవంతం అవుతుందన్నారు.నగరపాలక సంస్థ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడం జరగుతుందని పార్టీలకు అతీతంగా పాలకవర్గ సభ్యులు డివిజన్లలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నగరంతో పాటు కరీంనగర్ నియోజకవర్గంను అభివృద్ధి బాటలో పట్టించాలనే పట్టుదలతో ఉన్నారని తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో నగరపాలక సంస్థ ప్రత్యేక పారిశుధ్య పనులు,అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల కార్యక్రమాలను చేయడం జరుగుతుందని తెలిపారు. నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహాకారంతో కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుక రావడం జరుగుతుందని అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడ ప్రత్యేక నిధులు ఇస్తే నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్దం చేస్తామన్నారు. నగరంలో పార్కింగ్ స్థలాలు లేవు కాబట్టి వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు.అంతే కాకుండా నగరంలో ప్రధాన సమస్యగా మారిన డంపుయార్డు ప్రక్షాలనకు కేంద్ర ప్రభుత్వంకు మంత్రి బండి సంజయ్ కుమార్,మనోహార్ లాల్ కట్టర్ సహాకారంతో 10 కోట్ల ప్రపోజల్స్ పంపించడం జరిగిందన్నారు. డంపుయార్డు ప్రక్షాలనకు కావాలంటే దాదాపు 60 కోట్ల వరకు ఖర్చు కావడం జరగుతుంది కాబట్టి దానికి రాష్ట్ర ప్రభుత్వం సహాకారం చాలా అవసరమన్నారు.ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తే డంపుయార్డు ప్రక్షాలను చేసి స్థానిక ప్రజలకు ఊరట కలిగించడం జరుగుతుందని తెలిపారు.గతంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు ద్వారా నగరపాలక సంస్థలో అభివృద్ధి కార్యక్రమాలు ఎలా జరిగాయో అలాగే అర్బన్ చాలేంజ్ ఫండ్ ద్వారా అదే స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరడం జరిగిందని స్పష్టం చేశారు. కరీంనగర్ నగరాన్ని మరింత అభివృద్ధి చేసేలా అర్బన్ చాలేంజ్ ఫండ్ ద్వారా నిధులు తీస్కరావడం జరుగుతుందని తెలిపారు.ఇదే స్థాయిలో రాష్ట ప్రభుత్వం కూడ నగరపాలక సంస్థ అభివృద్ధి కోసం నిధులు ఇస్తే నగరం మరింత అభివృద్ధి బాట పట్టి ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి నగర అభివృద్ధి కోసం అధిక నిధులు తీసుకొస్తే రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీస్కెల్తామని స్పష్టం చేశారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**